# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 1, సంచిక 4 | మార్చి, 2021 | పుటలు 20

## ఈ సంచికలో...


సమాజ వార్తవాహిని ........ 2

కీర్తి కిరీటాలు ........ 3

సంపాదకీయం ........ 4

ముఖాముఖీ ........ 4

బహిరంగ వేదిక ........ 5, 6

ఆలంబన క్షేత్రం ........ 7

సౌభ్రాతృత్వ పేజీలు

- ఛత్తీస్ గఢ్ ........ 8
- పశ్చిమ బెంగాల్ ........ 9
- ఆంధ్ర ప్రదేశ్ ........ 10
- శిష్టకరణం యువత ........ 11
- తెలంగాణ ........ 12
- కలం స్నేహితులు ........ 13
- బిజినెస్ మాన్ ........ 14

ప్రతిభాస్థలి ........ 15

భువన కరణం ........ 16

వివాహ వేదిక ........ 17, 18

స్మృతి పథంలో ........ 19

ఐక్యవేదిక విశేషాలు ........ 20


## మన రాజకీయ దృక్పథం ఏమిటి ?






మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో శిష్టకరణం అభ్యర్థులు తమ విజయాన్ని పరీక్షించుకుంటున్నారు.

శిష్టకరణ సంఘాలు పార్టీలకు అతీతంగా ఉండాలని ఒక ప్రాథమిక నిర్ణయం తీసుకుని త్వరలో జరగబోయే జీవీఎంసీ ఎన్నికల్లో మన శిష్టకరణ అభ్యర్థులుని సంపూర్ణ మద్దత్తు తో గెలిపించుకొనే బాధ్యత మన అందరి పై ఉంది.

బరిలో ఉన్న శిష్టకరణాలు వీళ్ళు అందరు తప్పక విజయం సాధించాలని మన శిష్టకరణాలు అందరం కోరుకుందాం. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం మన శిష్టకరణ అభ్యర్థులు పోటీలో ఉన్నారు ఈ ఎన్నికల్లో మన కుల సంఘాలు నాయకులు పెద్దఎత్తున శిష్టకరణ బంధువులు పాల్గొని భవిష్యత్ కార్యాచరణ రూపోందించి ఇతర వర్గాల సహాయ సహకారాలు తీసుకొని మన కుల రాజకీయ భవిష్యత్ తరువాత తరాలకు భద్రత కల్పించే విధంగా ఉండాలి. ఆలాగే మన పెద్దల పిలుపు మేరకు ఒక పార్టీకి మద్దతూ ఇస్తే నిరబ్యంత్రంగా ప్రచారం చేసుకోవచ్చు.

కాని మనం ఆలోచిస్తుంది అది కాదు సంఘాలు స్వతంత్ర వ్యక్తిత్త్వాలు ప్రదర్శించె ప్రయత్నం చేయాలి ఆలాగే మన సంఘాలు లో విభిన్న పార్టీలు వారున్నారు వారి అంతరాత్మ ప్రభోదం ప్రకారం ఓటు వేస్తుంటరు అలా అని ప్రజాస్వామ్యం లో వ్యక్తులు సమూహం నుండి వస్తారు అది అందరికి తెలిసే విషయమే కాని ఇక్కడ భిన్నత్వం లోఏకత్వం మాదిరి గా శత్రువు మన పైకి వస్తే అందరం ఏకం అవుదాం. ఆలాగే మనవాళ్ళు అందరు గెలిచాక ఎవరి అస్థిత్వం వారిది ఎక్కడ తగ్గాలో ఎక్కడ ఎదగాలో మన కరణాలు కి బాగా తెలుసు.

- వినమ్ర త తో లేఖ టీం

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే. ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీ లో).

# సమాజ వార్తవాహిని

## ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ ఎన్నికల్లో శిష్టకరణం విజేతలు

AP గ్రామపంచాయతీ ఎన్నికలలో మన శిష్టకరణాలు విజయ ఢంకా మోగించారు. ఈ తరహా మన వాళ్ల ఫలితాలు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొదటిసారి.



బగ్గాం చిట్టి తల్లి
వార్డు మెంబర్
కైలాం, విజయనగరం



బలివాడ లక్ష్మీనారాయణ
సర్పంచ్
బలివాడ, శ్రీకాకుళం



డబ్బీరు కిరణ్ చందు
సర్పంచ్
పారసెల్లి, శ్రీకాకుళం



తొండమనాటి శ్రీధర్
6వ వార్డు మెంబర్
కృష్ణపట్నం, నెల్లూరు



కరణం రాజేష్
1వ వార్డు మెంబర్
కృష్ణపట్నం, నెల్లూరు



బెహరా రామలింగేశ్వర్ రావు
సర్పంచ్
ఇప్పలవలస, విజయనగరం



బలివాడ నిర్మల
12వ వార్డు మెంబర్
తండ్యాం, శ్రీకాకుళం



డబ్బీరు ప్రదీప్ కుమార్
4వ వార్డు మెంబర్
కోటబొమ్మాళి, శ్రీకాకుళం



బండారులంక వెంకట లక్ష్మి
6వ వార్డు మెంబర్
తుమ్మలపాలెం, కృష్ణా



కరణం ఉమామహేశ్వరి
సర్పంచ్
మెదవాడ, చిత్తూరు



బెహరా ప్రవంతి,
5 వ వార్డు మెంబెర్
బిల్లలవలస, విజయనగరం



చెంచిలాం సన్యాసిరావు
1వ వార్డు మెంబర్
మందస, శ్రీకాకుళం

### మరి కొంతమంది విజేతలు

- బలివాడ ఉమాశంకర్, 8వ వార్డు మెంబర్, దువ్వం, విజయనగరం
- పెదపెంకి ప్రసన్న, 5వ వార్డు మెంబర్, పురిటిపెంట, విజయనగరం
- దశమంతి కేశవరావు, సర్పంచ్, కట్టబోలు, విశాఖపట్నం
- పోలుమహంతి ప్రభాకర్ పట్నాయక్, ఉప సర్పంచ్, మదనాపురం, శ్రీకాకుళం
- కే వరలక్ష్మి, సర్పంచ్, ఒడ్డేపల్లి, చిత్తూరు

## క్రియాశీల నాగ్‌పూర్ శిష్టకరణాలు




మహారాష్ట్రలోని నాగ్ పూర్ లో ఉన్న శిష్టకరణాలు ఇటీవల కాలంలో జిల్లా స్థాయిలో ఒక సంఘంగా ఏర్పడి చురుగ్గా పని చేస్తున్నారు.

మోతీబాగ్ రైల్వే కాలనీలో సంక్రాంతి ని పురస్కరించుకుని ఈ సంఘం సభ్యులు / కుటుంబాలు కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వంద మందికి పైగా మహిళలు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.



అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.కృష్ణ కుమార్ గారు. ఇతర ఆఫీస్ బేరర్లు గురునాథ్ పట్నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్; వి ఎమ్ పట్నాయక్, వైస్ ప్రెసిడెంట్; రమేష్ పట్నాయక్, కార్యదర్శి; పి.శ్రీనివాస్ రావు పట్నాయక్, కోశాధికారి, డా.మంగళ గౌరీరావు, సంయుక్త కార్యదర్శి; ఎస్ కె ఎమ్ పట్నాయక్, సహాయక కార్యదర్శి; మరియు కె.జి.పట్నాయక్, నిర్వహణ కార్యదర్శి.

## ఎన్ సీబీసీ సభ్యులతో శిష్టకరణ బృందం భేటీ

శిష్ఠ కరణ ఓబీసీ సాధన జాతీయ కన్వీనర్ కృష్ణారావు ఢిల్లీలో జాతీయ వెనుక బడిన తరగతులు ఛైర్మన్, భగవాన్లాల్ సహని, వైయస్ చైర్మన్ లోకేశ్వర్ కుమార్ ప్రజాపతి, మరియు ఎన్ సి బి సి సభ్యులు సుధా యాదవ్, తల్లోజు ఆచారి గార్లకు 4-3-2021




(గురువారం) మర్యాద పూర్వకంగా కలిశారు. శిష్టకరణ సమాజకవర్గాన్ని ఓబీసీ జాబితాలో చేర్చుటకై అనేకసార్లు విన్నవించి నందుకు గాను జాతీయ ఓ బి సి కమిషన్ మన విన్నపాన్ని మన్నించి మొట్టమొదటి సారిగా ఓ బి సి కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ, మన కులాన్ని ఓ బి సి జాబితాలో చేర్చాలని కేంద్రప్రభుత్వం పై వొత్తిడి చేస్తూ మరోసారి ఈ రోజు ప్రతిపాదించడం జరిగినది. మన కులానికి ఇట్టి ఓ బి సి కమిషన్ చేసిన సహకారానికి యావత్ శిష్టకరణం సమాజం జీవితాంతం రుణపడి ఉంటుందని ముఖ్యంగా తల్లోజు ఆచారి కి మన సమాజం శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియ జేయాలని మనవి చేసారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, ప్రభాకర్ పట్నాయక్, వెంకటేష్, నరేష్ తది తరులు పాల్గొన్నారు.

ఇదే విషయం పై తేదీ 4-2-2021 నాడు ఎన్ సీబీసీ చైర్మన్ గౌరవనీయులు శ్రీ భగవాన్ లాల్ సాహ్నీ గారిని, గౌరవ నేషనల్ బి సి కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారి సమక్షంలో శిష్టకరణ ఓ బి సి సాధనసమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ మురహరి రావు సింహగిరి పట్నాయక్ గారు ఢిల్లీలో కలవడం లేఖ పాఠకులకు తెలుసు.

# కీర్తి కిరీటాలు

## రాజా చంద్రశేఖర్ కి బిరుదు

శ్రీ మానపురం రాజా చంద్రశేఖర్ గారిని 24.01.2021 న సాలూరు సాహితీ మిత్ర బృందం వారు "వేగావతీ భారతి" బిరుదుతో సత్కరించారు. మరియు వ్యంగ్య కథల పోటీల న్యాయ నిర్ణయత్వం కొరకు అభినందన పత్రం అందచేశారు.






## తేనె కన్నా మధురం ... హనీ గానం

శ్రీ డబ్బీరు సత్యప్రసాద్, శ్రీమతి జ్యోతి, వైజాగ్ వారి సుపుత్రిక కుమారి డబ్బీరు హర్షవర్ధని (హనీ), శ్రీ చూడమని గారు, శ్రీ అరుణ గారి వద్ద తర్ఫీదు పొంది, ఎన్నో అన్నమయ్య కీర్తనలు పాడి ప్రముఖుల మన్ననలు పొందింది. శ్రీశ్రీశ్రీ అన్నమయ్య ముని మనవడు (12 వ తరం) శ్రీ హరినారయన గారి తో కలసి కీర్తనలు ఆలపించారు. అలాగే కోటి గారి తో పాడి మన్ననలు పొందింది. షార్ట్ ఫిలిమ్స్ కి మరియు ఇటీవల 'ఓంకారః హ్రీంకారనాధం' అనే హర్షవర్ధని పాడిన భక్తిగీతం ఎంతోమంది ప్రశంసలు అందుకుంది.

మరిన్ని మైలురాళ్లు హర్షవర్ధిని చేరుకోవాలని, తన కెరీర్ లో మరిన్ని కీర్తి కిరీటాలు అందుకోవాలని "లేఖ"దీవిస్తుంది..

- సేకరణ: జేవీసి బాబు



## శిరీష కవితకు మొదటి బహుమతి

సాంస్కృతిక సాంఘిక సేవా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి రైతు కవితల పోటీలో అనంతపురంకు చెందిన కొండా శిరీష కవితకు మొదటి బహుమతి లభించింది. శిరీష లేఖ శుభాకాంక్షలు.



సంక్రాంతి రైతు కవితల సంపుటి

తిరిగి ఇచ్చేయండి

(మొదటి బహుమతి)

అతడిని మాట్లాడనివ్వండి
ఇప్పుడిప్పుడే కాస్త ప్రశ్నించడం నేర్చుకున్న ఆ లేత గళానికి అలా
ఉరితాడును బిగించకుండా అతడిని మాట్లాడనివ్వండి
ఇన్నిరోజులు తలపై మోసిన ఆ గడ్డకట్టుకుపోయిన గాయాల ఆకాశాన్ని
ఒక్కసారిగా కన్నీళ్ల కుండపోతలా గుమ్మరించనివ్వండి
కళ్ళ చాటున దాచుంచిన కలలవిత్తనాల్ని పొడుచుకు తినడానికి వచ్చిన
ఆ చట్టాల నల్లపక్షుల్ని కుతకుతలాడుతూ మరిగిపోతోన్న అతడి చెమటచుక్కల్లో కాలిపోనివ్వండి
అవును, అతడిని మాట్లాడనివ్వండి. పిడికిలిన దాచిన సహనాన్ని పక్కకు విసిరేసి పొలం కోసం పోరాడుతోన్న
ఆ మట్టిముద్దని మాట్లాడనివ్వండి. కరువుమబ్బులకు చిక్కి నిలువునా తగలబడిపోయి పచ్చిపుండుగా మారిన
ఆ ఆకుపచ్చని దేహంపై కారం చల్లకుండా అతడిని మాట్లాడనివ్వండి. గుండె మండి నడివీధిలో వాలిన
ఆ కర్షకసూర్యుని కడుపు మీద కొట్టిన దెబ్బలు చాలవన్నట్టు అన్నం మెతుకై దేశానికి ఆయువు నింపుతున్న
ఆ వెన్నెముకను లాఠీతో విరగ్గొట్టడం మాని తెగిపడిన అతడి బతుకు తీగను ఆశల మట్టిలో పాతిపెట్టి
మరొక జన్మకు కాస్తంత జీవం పోయండి. కష్టాల గరళాన్ని గొంతున దాచి గర్జిస్తున్న ఆ నాలుకని
కార్పోరేట్ కత్తెరలతో కత్తిరించకుండా చేసిన తప్పుకు తలదించి అతడి పాదాలపై పడి లాక్కున్న అతడి మట్టిని,
అతడికి తిరిగి ఇచ్చేయండి.

## బలివాడ రవికి జాతీయ అవార్డు



బయోమాస్ ఆధారిత ఆయిల్స్ నుంచి డీజిల్‌ను తయారు చేసే పరిజ్ఞానాన్ని కనుగొన్నందుకు బలివాడ రవికి జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. శ్రీకాకుళం జిల్లా సోంపేటకు చెందిన రవి ఢిల్లీలోని ఫరీదాబాద్‌లో ఉన్నఐఓసీ పరిశోధన కేంద్రంలో సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు.

## జీతెలుగు లో మాస్టర్ గౌతమ్

చక్కని నటనతో ఎందరినో అలరిస్తున్న బాలనటుడు మాస్టర్ కొట్టిశ గౌతమ్ (సన్నాఫ్ శ్రీ కొట్టిశ మహేశ్ కరణం ఆఫ్ హైదరాబాదు.) సరికొత్తగా జీతెలుగు లో రాబోతున్న మెగా సీరియల్ "కృష్ణతులసి" లో ఒక చక్కని పాత్ర (హీరోగారి అన్నయ్య కొడుకుగా) వేస్తూ ముందుకొస్తున్నాడు. ఆ సీరియల్ ప్రతి రోజు సాయంత్రం 6-30 కు జీతెలుగు ఛానెల్ లో ప్రసారం అవుతుంది. మీరు చూసి చిన్నారి గౌతమ్ కు ఆశీర్వాదములు అంద జేయగలరు.



## డబ్బీరు శ్రీకాంత్ కి అవార్డ్

శ్రీ డబ్బీరు శ్రీకాంత్ గారికి ఇది వారి సంస్థ లో సర్వీస్ కి మెచ్చి ఇచ్చిన "ఎక్సలెంట్ బెస్ట్ సపోర్ట్" అవార్డ్ ఇటువంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని లేఖ తరుపున హృదయ పూర్వక అభి నందనలు .



## కీర్తి పట్నాయక్ కు ప్రశంస

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలకు, కోవిడ్ 19 సమయంలో పేదలకు నిత్యావసరాలు, మెడికల్ కేంపులు లాంటి కార్యక్రమాలు చేసినందుకు, విశాఖపట్నం GVMC - IV వ జోన్ కమీషనర్ శ్రీ పొందూరి సింహాచలం గారి ద్వారా ప్రశంసాపత్రం వారి కార్యాలయానికి ఆహ్వానించి శ్రీ కీర్తిపట్నాయక్ గారికి అందజేయడం జరిగింది.



## డా. సురేష్ బాబుకు మరింత సత్కారం



డాక్టర్ అబ్దుల్ కలామ్ మెమోరియల్ ఆర్గనైజేషన్ మరియు మదర్ తెరెసా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ పౌరగ్రంథాలయంలో జరిగిన వారికోత్సవంలో, ముఖ్య అతిథి నన్నమూర్తి చేతుల మీదుగా, కరోనా కష్టకాలంలో సమాజ శ్రేయస్సుకై అనేక కోవిడ 19 అవగాహనా శిబిరాలు నిర్వహించి నియంత్రణకు పాటుపడిన ప్రజా వైద్యుడు డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు కు కరోనా ఫ్రంట్‌లైన్ వారియర్ రాష్ట్ర వైద్యభూషన్202] అవార్డును ప్రశంసా పత్రం షీల్డ్ ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఇదివరకు డా. సురేష్‌బాబుకు సావిత్రిబాయి పూలె విశిష్ఠ వైద్య శిరోమణి పురస్కారం లభించిన విషయం లేఖ పాఠకులకు తెలుసు.

### లేఖ తరపున ఒక దిద్దుబాటు

క్రితం సంచికలో డా. సురేష్‌బాబు గారిదిగా ప్రచురించిన ఛాయ చిత్రం అతనిది కాదు. జరిగిన పొరపాటుకు లేఖ తరపున క్షమాపణలు.

## సంపాదకీయం

# మానవ సంబంధాలు

మానవ సంభంధాలు అంటే మానవత్వ బంధాలు

మానవ సంబంధాలు అంటే అనురాగ బంధాలు

కానీ నేటి మానవ సంబంధాలు అన్నీ ఆర్థిక సంబంధాలే

*సొంత లాభం కొంత మానుకు, పొరుగువాడికి తోడుపడవొయ్* అన్నాడు గురజాడ.

*సొంత లాభం మా సొంతం, పొరుగువాడితో పనిలేదొయ్*

అని అంటున్నారు నేటి జనం.



బంధువులు కుంటుంబం లో భాగం. కానీ బంధువులు అందరూ ఒకే విధంగా వుండరు. ప్రస్తుత కుటుంబ వ్యవస్థ లో బంధుత్వాలు రోజు రోజుకు దూరం అయి పోతున్నాయి అనే దానికంటే ప్రయోజన పూరిత బంధాలు అయిపోతున్నాయి అని చెప్పడం కరెక్ట్ అని అనిపిస్తుంది.

స్వప్రయోజనాలకు పీఠం వేస్తూ, సమాజం బాగుపడాలి అనుకోవడం మనలను మనం మోసం చేసుకోవడం కాదా?

మానవ సంబంధాలు గానీ, బంధుత్వాలు గానీ మెరుగుపడాలి అంటే స్వ అనే అహం వీడాలి.

ఇతరుల భావాలతో ఆటలాడకు.. అలా చేయటం వలన నువ్వు ఆడిన ఆ ఆటలో గెలవచ్చు గాక. కాని మంచి వ్యక్తులను నువ్వు జీవితాంతం కోల్పోతావు అని షేక్స్పియర్ చెప్పినది వాస్తవం అని అందరికీ అనుభవం.

ప్రస్తుతం మనకు జై కొట్టిన వారిలో, వారి వారి స్వ ప్రయోజనాలకు జై కొట్టిన వారే ఎక్కువ. కానీ, స్వచ్ఛమైన మనస్సు తో అందరినీ కలుపుకుంటూ వారితో బంధాలు పెంచుకుంటూ పోతే మానవ సంబంధాలు మెరుగుపడతాయి. అవి కలకాలం నిలబడతాయి.

స్వచ్ఛమైన మనసు - మంచి ఆలోచనలుతో మాత్రమే సాధ్యం.

మన ఆలోచనలే మన మిత్రులు, అవే మన శత్రువులు.

కనుక మంచి ఆలోచనలు చేద్దాం. మన బంధాలను, బంధుత్వాలను పెంచుకుందాం.

లోకాః సమస్తాః సుఖినో భవంతు

మీ అందరి బంధువు

అనంత ప్రసాద్

## ముఖాముఖీ

# శిష్టకరణం నా బలహీనత

తన రోజును శిష్టకరణంతో ప్రారంభించి శిష్టకరణంతో ముగించే ప్రముఖ వ్యక్తితో మాట్లాడటం లేఖకు ఆనందంగా ఉంది. అతను కమ్యూనిటీ బంధం కోసం ముందుకు వెళ్తారు మరియు ఆయన నమ్మకం అంకితభావం, నిబద్ధత మరియు ఆచరణ వ్యూహం పై ఆధారపడి ఉంటుంది. హైదరాబాద్ శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు గారు. ఆయన ప్రస్థానం గురించి లేఖ ఆయనను కదిపింది..

***దయచేసి శిష్టకరణం సేవల్లోకి మీ ప్రవేశాన్ని మాకు తెలిచేయగలరు***

నేను AP స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (APSRTC) లో పని చేస్తున్నప్పుడు, ట్రేడ్ యూనియన్ బ్యానర్ BMS క్రింద దాని అధ్యక్షుడిగా ఎన్నికయ్యాను. స్వల్ప వ్యవధిలో నా యొక్క కృషి వెలుగు లో కి వచ్చింది మరియు నా అన్ని కార్యక్రమాలు మరియు ఉద్యమాలు వార్తాపత్రికలలో వస్తుండేవి. మా అంకుల్ BHEL లో పనిచేస్తుండేవారు, రామచంద్రపురంలో శిష్టకరణాల సభ్యుల సమావేశాన్ని నిర్వహించేవారు మరియు ఆయన నన్ను పాల్గొనడానికి ఆహ్వానించేవారు. మంచి ప్రయోజనం కోసం నా సేవలను శిష్టకరణాల సమాజానికి విస్తరించాలని ఆయన ఆకాంక్షించారు. మన కుల సమాజ పేద ప్రజలకు ఎటువంటి సేవ చేయకపోతే జీవితం వృధా అని ఆయన చెప్పేవారు. నేను అతని ప్రేరణాత్మక మాటలతో ప్రేరణ పొందాను మరియు 1992 సంవత్సరం నుండి చురుకుగా పాల్గొనడం ప్రారంభించాను. 2010 లో, నేను హైదరాబాదులోని శిష్టకరణం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాను మరియు BHEL, చందానగర్, మియాపూర్, కూకట్ పల్లి లో ఉన్న మన కుటుంబాలన్నింటినీ ఒకచోట చేర్చాను. అప్పటి నుండి నేను ఏకగ్రీవంగా ఎన్నికవుతువస్తున్నాను. మన కులచరిత్ర లో ప్రస్తుతం నేను ఎక్కడ ఉన్నానో ఈ రోజు మీకు తెలుసు.

***మీ సంఘ సేవ దేనిపై ఆధారపడి ఉంటుంది?***

నా ప్రధాన ఉద్దేశ్యం శిష్టకరణాలకు సేవ చేయడమే. సేవ అవసరమైనవారి ప్రదేశం మరియు స్థితి నాకు అప్రధానమైనది. సంఘ సభ్యులకు సేవ చేయడానికి సంఘాలు ఉన్నాయి. ఒక సభ్యుడు ఇతర సోదర సంఘాల నుండి సేవలను పొందకూడదని దీని అర్థం కాదు. నా కోసం, ఏ ప్రదేశానికి చెందిన శిష్టకరణమైన మరొక శిష్టకరణం సేవలను పొందటానికి పూర్తిగా అర్హుడు.

ఈ సమయంలో నేను చెప్పదలచుకున్నది ఏమిటంటే, కొన్ని శిష్టకరణం సమ్మేళనాలు చిట్టికరణాలు, దుబ్బైకరణాలు, వడ్డికరణాలు, రాజమండ్రికరణాలు మొదలైనవి ...వారి ,వారి మధ్య వివాహ సంబంధాలు చేయడానికి ఒకరికి ఒకరు ఆసక్తి చూపరు. శిష్టకరణం యొక్క ప్రాథమిక కులబంధం వారి,వారి ఆలోచనలలో అణచివేయబడటం చాలా దురదృష్టకరం. శిష్టకరణం జనాభా లెక్కల గణాంకాలను ప్రభుత్వం ముందు తక్కువగా ఉండడానికి ఈ విభజనలు ఒక కారణం, అందువల్ల తద్వారా ఓబిసి హోదా పొందే అవకాశాలు బలహీన పడుతున్నాయి.

***కమ్యూనిటీ సంఘాల నుండి మీరు ఏమి ఆశిస్తున్నారు?***

సంఘాలు ప్రధానంగా వార్షిక వనభోజనాలు మరియు వివాహ సంబంధమైన సేవలపై దృష్టి సారిస్తున్నాయి. ఇది కాకుండా, అత్యంత అణగారిన సమాజ సభ్యుల సమస్యలను ప్రాధాన్యతతో మానవీయవాదంగా పరిష్కరించాలని నేను ఆశిస్తున్నాను. ఎవరైతే నా తలుపు తట్టారో, వారి ప్రదేశం లేదా మరేదైనా సంబంధం లేకుండా, నా శిష్టకరణం కుటుంబాలకు సేవలను అందించి నందుకు, అందిస్తున్నందుకు ఈ రోజు నాకు తృప్తి గా ఉంది,

నేను కోవిడ్ 19 విస్తారముగా ఉన్న రోజులలో ఒకసారి హాస్పిటల్ నుంచి మన వారి ఒక పార్థివ దేహాన్ని తీసుకువెళ్ళడానికి నా భుజం అందించాను. శరీరాన్ని బయటకు అనుమతించడానికి మరియు అంత్యక్రియలు నిర్వహించడానికి పలుకుబడిని ఉపయోగించాను.మరోసారి అంత్యక్రియల కార్యక్రమం కోసం ఖర్చు చేసే స్థితి లో లేని కుటుంబానికి నేను సమయం వెచ్చించి మరియు మొత్తాన్ని ఖర్చు చేశాను. ఇద్దరు కుమారులు ఉన్న ఒక వితంతువు జీవనాధారం ,మనుగడ ఆశతో మరొక నమ్మకంలోకి మార్చబడింది. ఆమె కుమారులకు విద్యను అందించడంలో సహాయం కోరింది. సర్టిఫికెట్లలో వారి పేర్లను చూసిన తరువాత, వారు మన సమాజానికి చెందినవారని నాకు అర్థమైంది. నేను వాస్తవాన్ని కనుక్కుని, వారికి కామర్స్ డిగ్రీ



కోర్సులో ప్రవేశం ఇప్పించి, నా డబ్బు ఖర్చు చేసి చివరకు వారిని జీవితంలో విజయవంతుల్ని చేశాను. ఈ రోజు ఒకరు ప్రభుత్వ ఉద్యోగి అయ్యారు, మరొకరు సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నారు. వారు మన సంఘానికి తిరిగి వచ్చారు మరియు మన కమ్యూనిటీ అమ్మాయిలను వివాహం చేసుకున్నారు. గురుకుల్‌లో ప్రవేశం కోరుకునే 8 వ తరగతి బాలిక ,ఆఖరు రోజు దరఖాస్తు చేసుకోవలసి వస్తే,24 గంటల్లో బిసి సర్టిఫికేట్ పొందడంలో పలుకుబడి ఉపయోగించి ఇచ్చాము. ఈ రోజు ఆ అమ్మాయి తన బి.టెక్ పూర్తి చేసి , సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. ఈ కుటుంబాలన్నిటికి నేను రుణపడి ఉన్నట్లు అనిపిస్తుంది, కాని వారి విజయం నాకు గొప్ప సంతృప్తిని ఇస్తుంది మరియు ఇతర బాధితవారికి వారికి సహాయం నా సహాయ హస్తానికి అంతిమ సాధన అవుతుంది.

***మీ ముందున్న ముఖ్యమైన విషయం ఏమిటి?***

అది ఓబీసీ. మన నిరంతర ప్రయత్నాలు వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ (ఎన్‌సిబిసి) ని ఒప్పించాయి మరియు సెంట్రల్ యొక్క ఓబిసి జాబితాలో చేర్చడానికి మన శిష్టకరణం కులాన్ని సిఫారసు చేశాయి. నిజమే, ఇది గొప్ప విజయం. సహోదరులైన కాయస్థా సంఘాల నుండి మాకు మద్దతు లభిస్తే ఢిల్లీ కారిడార్ల నుండి ఏదైనా సాధించడం సాధ్యమవుతుంది కాయస్థా తో మంచి సంబంధాలు కొనసాగించడంలో నేను నా వంతు కృషి చేస్తున్నాను.

***మన సంఘానికి ఏదైనా సలహా ఉందా?***

మన సభ్యులు మన పేరులో శిష్టకరణం అనే పదాన్ని చేర్చడానికి వెనుకాడకూడదు. అలా చెప్పడం మనకు గర్వంగా అనిపించాలి. ఈ రోజులలో, మాదిగ, ముదిరాజ్, వడ్డెర వారి పేర్లలో వారి గుర్తింపును ఎలా ఉపయోగిస్తున్నారు. వారు ఆర్థికంగా మరియు రాజకీయంగా ఎలా అభివృద్ధి చెందుతున్నారో వారి నుండి తెలుసుకోండి. వారి సమూహంలోని సభ్యుల ఐక్యత కూడా వారి విజయానికి ఒక కారణం. మన పదవుల భేషజాన్ని విడనాడి మరియు ఒకరినొకరు గౌరవించుకుంటు కలిసి ప్రయాణించాలి, రేపటి మంచి భవిష్యత్తు కోసం మన వారిలో ఉన్న నైపుణ్యాలను,నైపుణ్యవంతులను,వెలికితీసి ప్రోత్సహించాలి మరియు వారిని కులశ్రేయస్సు, కులాభివృద్ధి కి ఉపయోగించుకోవాలి. మనం కూడా ప్రచారం, అహంభావాన్ని వదిలి, అందరి సాధారణ ప్రయోజనం కోసం పనిచేయాలి.

మన బాలికలు కు చాలా మంది ఇతర సమాజాలు లో వివాహములు చేస్తున్నారు. తద్వారా మన అబ్బాయిలు మన కమ్యూనిటీ అమ్మాయిల కొరతను ఎదుర్కొంటున్నారు మరియు వారికి ఇతర కమ్యూనిటీ అమ్మాయిలను కూడా ఎంచుకోవలసి వస్తుంది. తల్లిదండ్రులు సకాలంలో మరియు సరైన చర్యలు ఇటువంటి సంఘటనలను నిరోధించవచ్చు.

ఐక్యత మరియు ఉద్యమాలు లేకుండా మనం ఏమీ సాధించలేము. ఏదైనా సాధన సాధించినవారి కోసం కాదు. తరువాతి తరలవారి కోసమని ఎల్లప్పుడూ దీన్ని గుర్తుంచుకోవాలి. శిష్టకరణం నా బలహీనత మరియు దాని ఐక్యత నా బలం. జై శిష్టకరణం.

*70 మంది వ్యక్తులకు సులువుగా ఉండే అన్ని అధికారిక సమావేశాల కోసం శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు గారుతన నివాసగృహం లో గ్రౌండ్ ఫ్లోర్‌ను SWA కోసం అంకితం చేసినట్లు లేఖ తన ప్రయాణంలో కనుగొంది. ఏడి,ఏమైనా పేదవారికి అతని తలుపులు ఎప్పుడూ తెరిచి ఉంటాయి. తన అన్ని ప్రయత్నాలలో విజయం కలగాలని లేఖ కోరుకుంటుంది.*

# బహిరంగ వేదిక

## కొండ మాస్టారు బడి

అనకాపల్లి, సోరగొండ పల్లెలకు గతంలో మన శిష్టకరణం పరోపకార ప్రముఖులు (ఫిలాంత్రోపిస్ట్) కీ. శే. జగ్గుమంత్రి నరసింహమూర్తి (కొండ మాస్టారు) గారు అక్షరాస్యత నైపుణ్యాలు అందించిన వారిగా చాల పేరు పొందారు. నేటికి ఒక శతాబ్దికి పైగా నడుస్తున్న అనకాపల్లి పెద్దిరాజు పేట ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్, ఇప్పటికీ కొండా మాస్టారు స్కూల్ గానే అందరికి తెలుసు.

1915 లో కీ. శే. జగ్గుమంత్రి చిన సన్నయ్య గారు (కొండ మాస్టారి తండ్రిగారు) ఇద్దరు ఉపాధ్యాయులతో బడి ప్రారంభించగా, శ్రీ నరసింహమూర్తి గారు 1920 లో పాఠశాలకు మేనేజర్ & కరెస్పాండంట్ గా నియమించబడ్డారు. 1938 లో పాఠశాలకు ప్రభుత్వము వారు శాశ్వత రెకగ్నిషన్ ఇచ్చారు.

ఎంతో మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుని తరువాత ఉన్నత చదువులు చదివి, ఇండియా, విదేశాల్లో ఉన్నత స్థాయికి వెళ్లిన ప్పటికీ వారు కొండ మాస్టారును, కొండ మాస్టారు బడినును మరచిపోలేరు.

స్వర్గీయ జగ్గుమంత్రి నరసింహమూర్తి గారి గురుంచి, కొండ మాస్టారు బడి గురుంచి ప్రచురించడం లేఖ బృందానికి గర్వ కారణం.

*- సంకలనం: నరేష్ దశిమంత్రి*



**ఒక అభ్యర్థన**

ప్రస్తుత పరిస్థితుల్లో నెలవారీ ఫీజు వసూళ్ల వీలు లేదు కనుక, బిల్డింగ్ మరియు పరిశుభ్రత, ప్రయోగశాల, ఫ్యాన్ లు, లైట్లు మరమ్మత్తు స్థితిలో ఉన్నాయి. సాయం చేయాలనుకునే దాతలు స్కూల్ కరస్పాండెంట్ నాగుమంత్రి శ్రీనివాస్ రావును 9885990740 లో సంప్రదించవచ్చు.







## అనకాపల్లిలో శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి గుడి

సుమారు 600 ఏళ్ల క్రిందట 1450వ సంవత్సరంలో శ్రీ నూకాంబిక అమ్మవారు తొలుత కాకతాంబగా ఇక్కడ ప్రతిష్టించబడినది. ఆర్కాట్ నవాబు దగ్గర సైన్యాధిపతిగా పనిచేసిన కాకర్లపూడి అప్పలరాజు కళింగ ఆంధ్ర ప్రభువైన బహుబలేంద్రుని ఓడించి అనకాపల్లి కేంద్రముగా రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటి గవరపాలెం ప్రాంతంలో ఒక శత్రు దుర్భేద్యమైన కోటను నిర్మించి తమ ఇలవేల్పు కాకతాంబ గుడిని కోటకు దక్షిణముగా నిర్మించారు. తరువాత కాలంలో అప్పలరాజు వంశీయుడైన జగన్నాథరాజును పాయకరావుపేట వద్ద జరిగిన యుద్ధంలో బ్రిటీష్ వారు నియమించారు. విజయనగర రాజులు కాకతాంబ పేరును నూకాంబికా అమ్మవారుగా మార్పు చేసి కొలిచేవారు.

తరువాత కాలంలో గోడి జగన్నాధరాజును అనకాపల్లి కోటకు సామంతరాజుగా విజయనగరం రాజు నియమించారు. ఆయన అనేక సంవత్సరాలు బ్రిటీష్ వారికి పన్నులు చెల్లించకపోవడంతో కోటను వేలం వేశారు. వైరిచర్ల ఆనందగజపతిరాజు వేలం పాటలో కోటను సొంతం చేసుకున్నారు. అప్పటి నుండి వైరిచర్ల వంశీయులే దేవస్థాన శాశ్వత ధర్మకర్తలుగా వ్యవహరించెడివారు.

శ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయం 1935వ సంవత్సరములో దేవాదాయశాఖ వారి ఆధీనంలోకి వచ్చింది. నాటినుండి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ ఎంతో సుందరముగా తీర్చిదిద్ద బడినది. 40 వసతి గదులు, క్యూ కాంప్లెక్సు, కళ్యాణ మండపం వంటి నిర్మాణముల వలన భక్తులు, యాత్రికులకు అన్నివిధముల సౌకర్యములు కల్పించ బడుచున్నవి. పిలిచిన పలికే ఇలవేల్పుగా, కల్పవల్లిగా, తల్లిగా భక్తులు కొలిచే అనకాపల్లి శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారు ఉత్తరాంధ్ర జిల్లాలలోనే కాక రాష్ట్రములోని మహిమలు గల దేవతగా ప్రసిద్ధికెక్కింది. ప్రతీ యేటా ఫాల్గుణ బహుళ అమావాస్య (అనగా ఉగాది ముందు రోజు) నుండి చైత్ర బహుళ అమావాస్య వరకు నెలరోజుల పాటు శ్రీ అమ్మవారి జాతర మహోత్సవములు అత్యంత వైభవముగా జరుపబడుచున్నవి.

- సంకలనం: నరేష్ దశిమంత్రి






# బహిరంగ వేదిక

## అతుకులు బతుకులు కవిత సమ్మేళనం కి అనూహ్య స్పందన

తెలుగు భారతి సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో అతుకులు బతుకులు కవి సమ్మేళనం చరవాణి ద్వార గురువారం శుక్రవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి కవులూ కవయిత్రులూ 101 మంది పాల్గొన్నారు అని ఆ సంస్థ అధ్యక్షులు పి.ఆర్.ఎస్ఎస్ ఎన్ .మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవై మంది కవిత రూపంలో తెలియజేశారు.

దర్జీల వెతలకతలు చెప్పిన కవులు – రమాదేవి హనుమాండ్ల, షేక్ రహీమ్ సాహెబ్, చేబియ్యం శ్రీనివాసరావు, పెద్దమ్మ ప్రియాంక, అయ్యల సోమయాజుల ప్రసాద్, పద్మావతి రెడ్డి, పల్లి గోవిందరావు, పల్ల భవాని, రాపర్తి సునీల్ కుమార్, కే . పాండురంగ విఠల్, కోణం పర్శురాములు తుమ్మా రాజా, (వెన్నెల ), మంజీత కుమార్, బందెల నారాయణ భాగ్యలక్ష్మి, మీసాల చిన గౌరినాయుడు, మురళీ మోహనరావు వాండ్రంగి, నారు మంచి వాణి ప్రభాకరి, ఆళ్ల నాగేశ్వరరావు,కిలపర్తి దాలినాయుడు, రామారావు దన్నాన, ధనాశి ఉషారాణి, నెల్లుట్ల సునీత, దేవరపు ఈశ్వరరావు, లయన్ శివాజీ పట్నాయక్, తిరుమల జగన్నాథాచార్య డాక్టర్ సిహెచ్ ఆంజనేయులు,, కొంపల్లి నేతాజీ, మచ్చరాజమౌళి సోమరాజు, రాధాసురేశ్ యర్జల్ ఆరెకటికె.నాగేశ్వరరావు, సింగీతం సంతోష్ కుమార్, సంగు జ్యోతి, జోసీన్ గోలి, చేవెంద్ర . శ్రీనివాసరావు, రాశిపోగుల దస్తగిరి, కె . శైలజా శ్రీనివాస్, తుమ్మా రాజా, రాధాసురేశ్ యర్జల్, చెంగల జ్యోత్స్న రాణి, తంగెళ్ళపల్లి ఆనందాచారి, వై.రమ్య, రాజకుమారి, షేక్ రహీమ్ సాహెబ్ జ్యోతి సాధనాల, కంచు బారికి చిన్నారావు దేవరపు ఈశ్వరరావు, పెద్దమ్మ ప్రియాంక, ప్రశాంత్, స్వరూపరాణి గజ్జల రాజకుమారి, పల్లా భవాని గౌరిశెట్టి శిల్పా రాణి తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి సేవారత్న సహస్ర కవి వికటకవి హాస్యకవి అయిన పి.ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి, సాహితీ కిరణాలు అధ్యక్షులు బోగెల ఉమా మహేశ్వరరావు, కలం గ్రూప్ అధ్యక్షుడు బలివాడ సత్య రావు, డబ్బీర్ గోవిందరావు, ఏకే తెలుగు మీడియా వ్యవస్థాపకులు అశోక్ కంటే, లేఖ దినపత్రిక సంపాదకులు రవి కరకవలస, నరహరి, నరేష్, బొబ్బిలి సామ్రాజ్యం సంపాదకులు స్వామినాయుడు, ప్రజాసేవలో మనం ఉపాధ్యక్షుడు డొంకాడ అనంత ప్రసాద్, స్నేహ చైత్ర ఫౌండేషన్ అధినేత మరిశర్ల కృష్ణమూర్తినాయుడు, సత్య సేవా సమితి అధ్యక్షులు కె.సత్య వతి, ఆకుల దామోదర్, పుల్లెల శ్రీనివాసరావు తదితరులు అభినందించారు .





వాణిజ్య ప్రకటనలు















సోదరీమణులుకు సువర్ణ అవకాశం. సరసమైనధరలకు సుమారు రు 750 నుంచి ప్రాంభమై ఈ పట్టు చీరలు మంచి రేట్లకు విక్రయించబడును. ఇనిస్టాల్మెంట్ అవకాశం కూడా ఉంది. ... త్వరపడండి

**లేహ సారీ హౌస్**

44-39-12/A, నందగిరి నగర్, కృష్ణుడి గుడి దగ్గర, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016

PH: 6304601174, 9550054616

# ఆలంబన క్షేత్రం

## భారతనిధి ఫౌండేషన్

భారత నిధి ఫౌండేషన్ లాభాపేక్ష లేని ప్రభుత్వేతర సంస్థ, ఇది గ్రాడ్యుయేషన్ స్థాయిలో వివిధ విభాగాలను అభ్యసించే ఆర్థికంగా బలహీనమైన విద్యార్థులకు, ఫౌండేషన్ ద్వారా శిక్షణ అందించి, తద్వారా స్వయం సమృద్ధిని సాధించేందుకు సహాయ పడుతోంది.



ఈ ఫౌండేషన్ 2008 సం లో విశాఖపట్నంలోని ప్రముఖ ఛార్టర్డ్ అకౌంటెంట్ అయిన మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ డి యస్ వి గోపీకృష్ణ గారు వారి తండ్రి గారైన లేటు డబ్బీరు భారతనిధి గారి పేరుతో స్థాపించి..వ్యవస్థాపక ఛైర్మన్ గా ఉన్నారు. ట్రస్టు ద్వారా వివిధ వినూత్న సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులు:

- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్) విద్యార్థులకు ఉద్యోగ ఆధారిత అకౌంటెంట్ లుగా కామర్స్ గ్రాడ్యుయేట్ల సాధికారత.
- ఎస్ ఎస్ సీ, ఇంటర్మీడియట్ ఫెయిల్ అభ్యర్థులు కంప్యూటర్ హార్డ్ వేర్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ లో శిక్షణ. ఆర్ట్ ఆఫ్ లివింగ్ బెంగళూరు వారితో జాయింట్ వెంచర్.
- పేద సిఏ విద్యార్థుల కొరకు హాస్టల్.
- 2015 నుంచి తెలుగు సాహిత్య ప్రముఖ రచయిత స్వర్గీయ బలివాడ కాంతారావు జ్ఞాపకార్థం జాతీయ సాహిత్య పురస్కారం వ్యవస్థాపన.
- ప్రభుత్వ స్కూళ్ల కొరకు స్మార్ట్ క్లాస్ ప్రాజెక్ట్.




మరిన్ని వివరాలకు:

http://bharatanidhifoundation.com/

## తల్లి అంత్యక్రియలు నిర్వహించిన కుమార్తె

## - ఆదుకున్న శిష్టకరణ సంక్షేమ సంఘం –

పేదరికంతో పాటు.. మగదక్షత లేని కుటుంబం.. వెరసి తల్లి అంత్యక్రియలను కుమార్తె నిర్వహించిన ఘటన సోమవారం పాలకొండ నగర పంచాయతీలో జరిగింది.

బుట్టుమఠంలో చిన్నపాటి ఇంటిలో కుమార్తెతో నివాసముంటున్న వృద్ధ రాలు లుంబూరు శకుంతలమ్మ అనారోగ్యం తో ప్రాణాలు విడిచింది. ఒక పక్క తల్లి మరణం.. మరో పక్క అంత్యక్రియలు నిర్వహించదానికి సైతం సహకరించని పేదరికంతో మృతురాలి కుమార్తె సరళను దహించివేసింది.

సరిగ్గా అప్పుడే పాలకొండ శిష్టకరణ సంక్షేమ సంఘ ప్రతినిధులు మేమున్నామంటూ ముందుకొచ్చారు. సంఘ ప్రతినిధులు భాసూరు కాంతారావు (18వ వార్డు ఏకగ్రీవ కౌన్సిలర్), సాహిణి శ్రీనివాసరావు, మండాకురిటి కాళీబాబు, చంద్రశేఖరుని జగదీష్ బాబు స్పందించి సొంత నిధుల వెచ్చించి అంత్యక్రియలకు ఏర్పాటుచేశారు. శిష్టకరణ సామాజికవర్గం చరిత్రలో మొట్టమొదటి సారిగా తల్లికి కుమార్తె తలకొరివి పెట్టి రుణం తీర్చుకునేలా ఏర్పాట్లుచేశారు.

అంతేకాకుండా తల్లి మరణంతో ఒంటరైన సరళకు భవిష్యత్తులో అన్ని రకాలుగా అండదండలు అందించేందుకు సంఘ ప్రతినిధులు నిర్ణయించుకుని అన్ని వర్ణాల ప్రజల నుంచి మన్ననలు అందుకున్నారు.

## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :

Ge.kravi@gmail.com

లేదా 9652233372.

దయచేసి దీని గురుంచి అందరకి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN

PHARMACEUTICALS

*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్ గఢ్



## సంక్రాంతి కార్యక్రమం

ఛత్తీస్ గఢ్ శిష్టకరణం సంఘం సంక్రాంతి సంబారలు వార్షిక గ్రాండ్ ఈవెంట్ 2021 ఫిబ్రవరి 7 న ఎంతో ఆనందోత్సాహాలతో జరిగింది. మహమ్మారి పరిస్థితులలో సుదీర్ఘ సంవత్సరం తరువాత, ఈ అద్భుతమైన కార్యక్రమానికి చైర్‌పర్సన్ ఛత్తీస్ గఢ్ మహిలా బాల్ వికాస్ చైర్ పర్సన్  శ్రీమతి కిరణ్ మాయి నాయక్ అధ్యక్షత వహించారు.

సిజిఎస్‌కెఎ అధ్యక్షుడు శ్రీ బి రమేష్ పట్నాయక్ ఈ కార్యక్రమానికి స్వాగతం పలికారు.

సంక్రాంతి, సమాజ ప్రజలు జరుపుకునే ఆనందాన్ని పంచుకునే పండుగ. సాంస్కృతిక వారసత్వం మరియు ఆచారాలను సజీవంగా ఉంచాలన్న ఉద్దేశంతో, మన సమాజంలోని మహిళలు పసుపు కుంకుమ్‌ను పంచుకోవడం ద్వారా సాంప్రదాయ పద్ధతిని ప్రదర్శించారు. మరియు దాని తరువాత ఉత్తేజకరమైన సాంస్కృతిక ప్రదర్శన జరిగింది. ఇది కాకుండా, ఈ వేడుక యొక్క ప్రధాన ముఖ్యాంశం కోవిడ్ పోరాట యోధులు డాక్టర్ నీతా శర్మ, Ms కవితా ఆచార్య, శ్రీమతి యోగితా ఖపాడే మరియు శ్రీ బివిటి రావులను సన్మానించడం. ఈ మహమ్మారి పరిస్థితిలో వారు అన్ని ప్రయత్నాలతో నిస్వార్థంగా సమాజానికి సేవ చేశారు. ఈ కార్యక్రమం యొక్క మరో మెరిసే అంశం వర్ధమాన శిష్ట కవులకు అవార్డు ప్రదానోత్సవం. ఎంఎస్ రాజ్ కుమారి పాత్రో ప్రెసిడెంట్ మహిళా విభాగం ఏ ఐ ఎస్ కే ఏ వేడుక యొక్క ప్రాముఖ్యతను వివరించి, శిష్ట కవులు శ్రీ కె. శ్రీనివాస్ పట్నాయక్, శ్రీ డి. ప్రభాకర్, శ్రీమతి సంధ్యా రాజ్, శ్రీమతి జగదేశ్వరి పట్నాయక్, శ్రీమతి లుంబూరు సమత శ్రీనివాస్ లను ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేసిన అందరు సభ్యులకు మరియు ప్రదర్శనకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రధాన కార్యదర్శి సిజిఎస్కెఎ శ్రీ యు రవి పట్నాయక్ ఈ వేడుకను ముగించారు.

*- సంకలనం: లుంబూరు శ్రీనివాస,*
*ఛత్తీస్ గఢ్ కు కరస్పాండెంట్,*
*శిష్టకరణం లేఖ*






# సౌభ్రాతృత్వ పుట — పశ్చిమ బెంగాల్



## "మన సమాజంతో ఒక రోజు"

వేదిక బ్యాక్ గ్రౌండ్ లో శిష్టకరణ అసోసియేషన్ బ్యానర్ తో ఖరగ్ పూర్ లోని మన సంఘం సభ్యులు 14-02-2021 న న్యూ సెటిల్ మెంట్ ప్రాంతంలోని ఆంధ్ర ఉన్నత పాఠశాలలో "ఆన్యూవల్ ఫంక్షన్" నిర్వహించారు. సంవత్సరంలోని 365 రోజులలో ఒక ప్రత్యేక రోజును సూచిస్తూ "మన సమజం తో ఒక రోజు" అనే నినాదంతో ఈ కార్యక్రమం కొనసాగింది.

ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 6:30 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో రంగోలి, మీ చేతి వంటలు, చిత్రలేఖనం, వ్యాస రచన, 50మీ. & 100మీ. పరుగు, స్పూన్ రేస్, స్లో సైక్లింగ్, పాట్ రేస్ మరియు మ్యూజికల్ చైర్స్ తో సహా అనేక పోటీలు నిర్వహించబడ్డాయి.

మన సమాజానికి చెందిన 10 మంది వయో వృద్ధులకు శాలువా మరియు పూల బొకేలను అంద చేయడం ద్వారా గౌరవించి, ఖరగ్ పూర్ అసోసియేషన్ కు వారు చేసిన సేవలకు ప్రశంసించడం జరిగింది.

వేదికను అలంకరించినవారిలో ముఖ్య అతిథిగా శ్రీమతి డాక్టర్ పార్వతీ పట్నాయక్ గారు, అల్ ఇండియా ప్రవాస ఆంధ్ర సిస్టాకరణ అసోసియేషన్ (ఎఐఐపిఎస్ కెఎ, రాయపూర్ లో హెడ్డాఫీసు) వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డాడ ఉమామహేశ్వరరావు గారు, జాయింట్ సెక్రటరీ ఎఐపిఎస్ కెఎ చౌదరి తిరుపతిరావుగారు, ప్రో టెమ్ వైస్ ప్రెసిడెంట్, శిష్టకరణ అసోసియేషన్ ఖరగ్ పూర్ ఎస్.కె.మహంతి గారు ఉన్నారు.

ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వరరావు గారు మాట్లాడుతూ, సంఘంలోని పేద ప్రజల కోసం "సాముహిక ఉపనయనం" నిర్వహించటానికి ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. దీనికి హర్షిస్తూ కొందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. అలాగే రాబోయే సంవత్సరంలో ఖర్గ్ పూర్ లో మన సంఘం యొక్క 100 సంవత్సరాల వేడుకను కూడా జరుపుకోవడానికి ప్రణాళికలు ఉన్నాయి.

*- సంకలనం: మంత్రి బాల గంగాధర్,*
*పశ్చిమ బెంగాల్ కు కరస్పాండెంట్,*
*శిష్టకరణం లేఖ*





# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## రాజాం శిష్టకరణాల సంఘ కార్యవర్గ ఎంపిక

రాజాం (ప్రాంతీయ శిష్టకరణం సంఘ కార్యవర్గ ఎంపిక జరిగింది. ఫిబ్రవరి 7 ఆదివారం స్థానిక శిష్టకరణం సంఘ భవనంలో ఎన్నికలు సర్వహించారు. ఎన్నికల అధికారులుగా. ఉరిటి వాసుదేవరావు అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలలో సహాయ ఎన్నికల అధికారిగా డీఆర్ కిషోర్ మాస్టర్ ఎన్నికలు నిర్వహించారు.

శాశ్వతే కన్వీనర్ అయినటువంట్ పక్కి అప్పలదాసు అధ్యక్షతన జరిగిన ఎన్నికలలో సంఘ అధ్యక్షునిగా ఉరిటి శశిభూషణరావు ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. అదే విధంగా యువజన విభాగ అధ్యక్షునిగా వవ్వంగి నాగేంద్ర రావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంఘ ఉపాధ్యక్షుడుగా కల్లేపల్లి శ్రీనివాసరావు, ఉరిటి జగదీష్ వక్కి నాగేంద్ర రావు, అదేవిధంగా. కార్యదర్శిగా లోచర్ల గణపతి, సహాయ కార్యదర్శులుగా డి జి ప్రసాద్, కొండదాడి వెంకట రమణ, భాసురు సురేష్ కుమార్, కోశాధికారిగా కుప్పిలి బాలు రమేష్ యువజన విభాగ కార్యదర్శిగా పక్కి రమేష్ పట్నాయక్, పీఆర్వోగా ఏపీ శ్రీను, న్యాయ సలహా'దారులుగా. కరకవలన కొండలరావు, ఆర్ సి హెడ్ జయదేవ్, ఆడిటర్లు, మహిళా విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్లను ఏకగ్రీవ ఎంపిక చేసారు.



## విశాఖ ఉజ్వల భవిష్యత్‌కు ఓటేయండి

విశాఖ ఉజ్వల భవిష్యత్‌కు కీలకమైన ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని దువ్వాడ సీ.ఐ. టి.లక్ష్మి సూచించారు. కూర్మన్నపాలెం శిష్ట కరణం అసోసియేషన్ ఆధ్వర్యంలో "ఓటు హక్కు మన జన్మహక్కు, రాజకీయాలను ప్రభావితం చేసే ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ కూర్మన్నపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఓటేయాలని పిలుపునిచ్చారు. శిష్ట కరణం జిల్లా ప్రధాన కార్యదర్శి మంత్రి నరసింహమూర్తి మాట్లాడుతూ విశాఖ రాజధానిగా ఉజ్వల భవిష్యత్ ఉన్న ఈ ప్రాంతంలోని ఓటరు ఈ సారి ఎన్నికల్లో ఓటు అనే ఆయుధాన్ని వినియోగించాలన్నారు. శేఖరమంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఓటర్లు విజ్ఞతతో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఉర్లామ్ ప్రసాద్, గంగవరం గోపి, డి.సత్యారావు, రమేష్, ఎంపీ జనార్ధన్, నాగేశ్వరరావు, బాబూ పట్నాయక్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




## కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి అనూష గారికి ఘన సన్మానం

ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం ఏపీ పీసీసీ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ శ్రీమతి కాంతిమహంతి అనూష శశిధర్ పట్నాయక్ ను సత్కరించారు. గౌరవ అతిథి పైడా గ్రూప్ సంస్థల చైర్మన్ శ్రీ పైడా కృష్ణప్రసాద్ గారు, ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్టర్ శ్రీ కృష్ణ మోహన్ గారు, డా. శ్రీమతి జలది విజయ్ గారు, శ్రీ ఎస్.ఎన్.కె.మహంతి గారు ఎపి శిష్టకరణం కన్వీనర్, ఘంటసాల క్రీడా, సాంస్కృతిక సంఘం అధ్యక్షులు, ఇతర బృంద సభ్యులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ డైరెక్టర్ నదాశవుని కృష్ణగారికి సన్మానం

బిసి శిష్టకరణం సంఘం డైరెక్టర్, సీనియర్ జర్నలిస్ట్ నదాశవుని కృష్ణను, పొలాకి మండలం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు చింతు షన్ముఖరావు, యాబాజీ కాంతారావు తదితరులు, నరసన్నపేటలో సన్మానించారు. ఈ కార్యగ్రమంలో వైకాపా నాయకులు కరిమి రాజేశ్వరూవు, డి.వి.రఘు, రఘుపాత్రుని వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.



*వాణిజ్య ప్రకటన*




*కాఫీ బాయ్ అనే ఈ కొత్త అవుట్ లెట్ ను జుడ్డుమహంతి అశోక్ కుమార్ పట్నాయక్ ప్రారంభించారు. మరింత సమాచారం కొరకు వారి వెబ్ సైట్ ని సందర్శించండి.*

https://ourcoffeeboy.com/



# సౌభ్రాతృత్వ పుట — శిష్టకరణం యువత

## విశిష్ట సేవలకి ఉగాది నాడు సన్మానం

ఈ సంవత్సరం ఏప్రిల్ 13వ తేదీ, ఉగాదిని పురస్కరించు ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల నుండి మన కులం కోసం విశిష్ట సేవలు అందించిన 15 మంది మన కులపెద్దలను సన్మానించాలని అనుకుంటున్నామని శిష్టకరణం యువత సభ్యులు తెలియచేసారు.

మన ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి సంఘం వారు, ఆ ఊరికి సంబంధించిన ఒక వ్యక్తిని ఈ సన్మానానికి నామినేట్ చేయాలి. ఇలా అన్ని సంఘాల నుంచి వచ్చిన నామినేషన్లు నుండి 15 మందిని మన పెద్దలు నిర్ణయిస్తారని, వారిని ఉగాది రోజు సన్మానిస్తామని వారు తెలియచేసారు.

ఎవరికి వారుగా తమని తాము నేరుగా కూడా నామినేట్ చేసుకోవచ్చు. వారిని కూడా పరిగణనలోకి తీసుకుంమని అన్నారు.

నామినేషన్లు తెలుపుటకు సంప్రదించండి: 6281657211, 7569340298

## 1001 గంటల పంచాంగము పంపిణీ



ఉగాదిని పురస్కరించు వెయ్యిన్నొక్క(1001) గంటల పంచాంగము లను ప్రచురించి, వెయ్యి శిష్టకరణం కుటుంబాలకి ఉచితంగా అందించాలని తల పెట్టామని శిష్టకరణం యువత వారు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీ అందరి సహాయ సహకారాలు, సూచనలు, అభిప్రాయాలు వీలైతే ధనసహాయం అందించాలని కోరారు.

## బయట ఊరి విద్యార్థులకు వసతి మరియు గ్రంధాలయ సౌకర్యం





శిష్టకరణం యువత చేపట్టిన మరొక కొత్త దాతృత్వ కార్యక్రమం, విశాఖపట్నంలో చదువుతున్న బయట ఊరి విద్యార్థులకు వసతి మరియు గ్రంధాలయ సౌకర్యం ఏర్పర్చటం.

ప్రస్తుతం శిష్టకరణం యువత సభ్యులు తమ సొంత స్థిరాస్తులను ఈ కార్యక్రమానికి ఉపయోగించి, అవసరైనప్పుడు ఇతరుల సహాయం కోరవచ్చున్న ఆలోచనలో ఉన్నారు.

వారి ఈ మహోన్నత ఆశయానికి సహకరిస్తూ చేతనైన విధంగా అందరు సహాయపడతారని లేక ఆశిస్తోంది.

## ఎస్.కె. యువత, ఇతరులను కలిసిన ఐక్యవేదిక



వైజాగ్ కు చెందిన మానాపురం తిలక్, బాల సుబ్రహ్మణ్యంలతో భేటీ



మంత్రి నర్సిమూర్తి (ప్రధాన కార్యదర్శి) తో, వైజాగ్ స్టీల్ ప్లాంట్ యూనియన్ అధ్యక్షుడు మంత్రి రాజశేఖర్ ద్వారా "లేఖ" విడుదల



ప్రస్తుత అనకాపల్లి అధ్యక్షుడు శ్రీ ఎం. మాధవరావుతో సమావేశం

## శిష్టకరణం కుల జన గణనం జరగాలి

శిష్టకరణం కుల జనగణన జరగాలని దీనికి కుల నాయకులంతా సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంఘ గౌరవ సలహాదారు అక్కుమంతి రాజా పిలుపునిచ్చారు. ఆయన విశాఖపట్నం వచ్చిన సందర్భంగా శిష్ట కరణం యువత సభ్యులు వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిష్టకరణం యువత పేరుతో మానాపురం సురేష్ కుమార్, వేణుం వీరబాబు, పట్నాయకుని మోహన్, డబ్బీరు శివకిషోర్ లు గ్రామ గ్రామాలు తిరిగి అక్కడ ఉన్న శిష్టకరణం సంఘ పెద్దలను కలిసి వారి ద్వారా కుటుంబవారి వివరాలను సేకరించడం చాలా గొప్ప పని అని, దీనికి సంఘ సభ్యులందరూ సహాయ సహకారాలు అందించాలని అన్నారు.



శిష్టకరణం కుటుంబాలలో ఉన్న అందరి వివరాలను సేకరించడానికి గూగుల్ ఫారం ఏర్పరిచిన విషయం లేఖ పాఠకులకు తెలుసు. ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న మన సమాజ సభ్యులందరూ తమ వివరాలను నమోదు చేయాలని మనవి.

*గూగుల్ ఫారం లింక్:*

https://forms.gle/YpH74YsoAhMFkQJ27

## పుస్తకాలను విరాళంగా ఇవ్వండి

అందరికి నమస్కారం

మన ఇంట్లో పాత పుస్తకాలు ఉంటాయి. మనం వాటిని అలా సర్దుతూ ఉంటాము.... గాని చదవం.... అలాంటి పుస్తకాల్లో....... కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి పనికి వచ్చేవి రిఫరెన్స్ బుక్స్ గా పనికి వచ్చేవి ఏవైనా మీ ఇంట్లో ఉంటే మాకు విరాళంగా ఇవ్వండి.

మేము వాటిని కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతున్న యువతకు అందజేస్తాము.

లేదా ఎవరైనా కొత్త పుస్తకాల్ని డొనేట్ చేస్తారా? మరీ సంతోషంగా వాటిని స్వీకరిస్తాము.

దయచేసి పుస్తకాలను విరాళంగా ఇవ్వండి.

యువతకు ఉద్యోగ అవకాశాల్ని మరింత పెంచండి.

శిష్టకరణం యువత

ఆంధ్ర ప్రదేశ్

7569340298



## సౌభ్రాతృత్వ పుట – తెలంగాణ

# డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు కు మాతృభాష విశిష్ట సేవా షపురస్కారం ప్రధానం

పరభాష పై వ్యామోహం, మమకారంతో మాతృభాషను నిర్లక్ష్యం చేయడం తగదని రాష్ట్ర బీసీ కమిషన్ పూర్వ సభ్యులు రచయిత వ్యాసకర్త డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. భాష అంతరించిపోతే ఆ జాతులకు జాతులు నశించిపోతున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు ఒక భాష యొక్క సాహిత్యం, సంస్కృతి, సంప్రదాయాలు కళలు భాష తో పాటే కనుమరుగవుతాయని ఆయన అన్నారు. భాషను పరిరక్షించుకోవడం మనందరి కనీస కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.

మాతృభాష పరిరక్షణ సమితి భాగ్యనగరం ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతీ విద్యా మందిర్ ప్రాంగణంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ సీనియర్ పూర్వ సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు కు మాతృభాషా విశిష్ట సేవా పురస్కారం అందజేశారు. కార్యక్రమానికి మాతృభాష పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ మావిశ్రీ మాణిక్యం, అధ్యక్షత వహించగా, గౌరవ సలహాదారులు డీ వీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, చందానగర్ కార్పొరేటర్ రెడ్డి మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ.. మన మాతృభాష తెలుగు విస్మృతికి ఎందరో భాషాకారులు, సాహితీవేత్తలు తమ జీవితాలను త్యాగం చేసి తెలుగును శాఖోపశాఖలుగా విస్తరింపచేశారన్నారు. సి.పి.బ్రౌన్ మొదలుకొని కందుకూరి వీరేశలింగం పంతులు, బహుజనపల్లి సీతారామాచార్యులు, జయంతి రామయ్య పంతులు, గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు రాయప్రోలు సుబ్బారావు, కొక్కొండ వెంకటరత్నం పంతులు, వేదం వెంకటరామ శాస్త్రి, వావికొలను సుబ్బారావు కాశీభట్ల సోదరులు, తిరుపతి వెంకట కవులు. పుట్టపర్తి నారాయణాచార్యులు, సురవరం ప్రతాపరెడ్డి, దేవులపల్లి రామానుజ చార్యులు , మాడపాటి హనుమంతరావు, కురగంటి సీతారామ భట్టాచార్యులు వంటి ప్రముఖులు తెలుగు వెలుగును దశదిశలా చాటారని తెలిపారు. అంతకుముందే పరావస్తు చిన్నయసూరి బాల వ్యాకరణం, నీతి చంద్రికలతో భాషను వ్యాకరణయుతం చేశారన్నారు. ఆధునిక కాలంలో అధ్యయన శీలురు, పరిశోధకులు, భాషావేత్తలు ఆ ముద్రితాలుగా మౌఖికంగా ప్రచారంలో ఉన్న సాహిత్యాన్ని సాధికారికంగా శతక, హరికథ, జానపద, నవలా వాఙ్మయాలను వెలుగులోకి తెచ్చారన్నారు. సమగ్రంగా సాహిత్యాన్ని ఆరుద్ర వెలువరించారన్నారు. ఖండవల్లి లక్ష్మీ రంజనం, తూమాటి దోణప్ప, బిరుదురాజు రామరాజు , సినారె, పాటిబడ్డ మాధవ శర్మ, శ్రీ శ్రీ ,



విశ్వనాథ సత్యనారాయణ, గుర్రం జాషువా, రావూరి భరద్వాజ, దాశరధి ఎందరో మహానుభావులు మాతృభాషకు పట్టాభిషేకం చేశారన్నారు. తెలుగు భాష ప్రాచీన ప్రాశస్త్యం కలిగిన భాషగా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టిందని అన్నారు. మాతృభాష పట్ల చిన్ననాటి నుండే మక్కువ కలిగించాలంటే తెలుగులోనే సాధ్యమైన ప్రతి సందర్భంలో సంభాషించాలన్నారు. గొప్ప వాళ్ళు రాసిన రచనలు, పద్యాలు, గద్యాలు , గేయాలు , కథలు, కవితలు ,పల్లె గీతాలు, హాస్య రచనలు మున్నగునవి చదవాలని, చదివించే అలవాటును జీవితంలో ఒక దినచర్యగా ఉండేలా చూసుకోవాలని డాక్టర్ వకుళాభరణం సూచించారు.

ఈ కార్యక్రమంలో సాహితీవేత్త తల్లోజు యాదవ్ ఆచారి, మాతృభాష పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు ఉరిటి వెంకట్రావు ప్రజాపతి,ముఖ్య సలహాదారు గంటా మనోహర్ రెడ్డి, శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాలక కార్యదర్శి యం. రఘునందన్ రెడ్డి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడి పోయిన రామస్వామి యాదవ్, సుప్రజా ప్రవీణ్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ దాసోజు పద్మావతి, వజీద్ బేగ్ మగ్బుల్, మాడుగుల లక్ష్మీ నరసమ్మ,రజనీ కులకర్ణి,బి.విజయ్ కుమార్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, మాతృభాష పరిరక్షణ సమితి కార్యనిర్వాహక కార్యదర్శి పోసిన నాగరాజు,బద్దం కొండల్ రెడ్డి, వడ్డే ఎల్లేష్ ,సిహెచ్ రాజు బంగారు శ్రీనివాస్, జేజి నాయన,శ్రీనివాస్ నాయక్ ,వెంకటేశం, గోపి కిషన్ రావు తెలుగు భారతి అధ్యక్షులు పక్కి రవిశేఖర్ సత్య నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శిష్టకరణ సామాజిక వర్గానికి అండగా ఉంటాం: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

శిష్టకరణ సామాజిక వర్గానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యుడు అరికెపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు, జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్ డీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, టిఆర్ఎస్ చందానగర్ అధ్యక్షులు రెడ్డి రఘునాథ్ రెడ్డి లను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. శిష్టకరణ సంక్షేమ సంఘం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న సంక్షేమ భవన నిర్మాణానికి అవసరమైన స్వర మంజూరు కు తన వంతు సహకరిస్తామన్నారు ముఖ్యంగా ఓబీసీ జాబితాలో శిష్టకరణ సామాజిక వర్గాన్ని చేర్చేందుకు తన సహకారాన్ని అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంక్షేమ సంఘం అడిషనల్ ప్రధాన కార్యదర్శి మోటూరి నారాయణ రావు, కోశాధికారి యు. పార్వతీశం, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



## @9 న్యూస్ ఛానల్ లోగో ఆవిష్కరణ

వార్త ప్రపపంచంలో సరికొత్త ఛానల్ @9 న్యూస్ లోగో ఆవిష్కరణ NCBC కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి చేతుల మీదుగా జరిగింది. సమాజంలో మీడియా పాత్ర కీలకమైనదని, @9 న్యూస్ ఛానల్ సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలని తల్లోజు ఆచారి సూచించారు. న్యూస్ ఛానల్ యాజమాన్యం, శిష్టకరణ జాతీయ ఓబీసీ కన్వీనర్ శ్రీ డీవీ కృష్ణారావు గారు, ఇతర సభ్యుల సమక్షాన ఈ కార్యక్రమం జరిగింది.



# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు




## "తల్లి రక్షణ" పై చిత్ర కవితలు

కలం స్నేహితులు శ్రీ గౌరిప్రసాద్ కరకవలస నిర్వహకులుగా **తల్లి రక్షణ** మీద వినూత్న చిత్రం వెతికి పట్టుకొని,కవుల కలాలకు పదును పెట్టె కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 30 కవులు కూడా అదే విధముగా స్పందించి తమ కవితలను పంపించి మన్ననలు అందుకున్నారు. శ్రీ గౌరిప్రసాద్ గారు మాట్లాడుతూ ఈ రోజు చిత్రకవితలు కవులు వారి వారి ఆలోచనలను చక్కగా రాసి పంపించారని అన్నారు.

చిత్ర కవితల కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించిన కవులందరికి పేరు.. పేరు న ధన్యవాదములు, మరియు అభినందనలు తెలియవరిచారు.



## మాతృభాష దినోత్సవం కవితలు

21/02/2021 నాడు మాతృభాష దినోత్సవం సందర్భముగ కలం స్నేహితులు మాతృభాష కవితల పోటీ ని శ్రీ సదాశివుని లక్ష్మణ్ రావు గారు ఆధ్వర్యములో నిర్వహించారు.

ఇందులో 30 కవులు పాల్గొని అపురూపమైన మాతృభాష కవితలు పంపారు. వీటిని శ్రీ లక్ష్మణ్ రావు గారు పిడిఎఫ్ లో వరుస సక్రమములో భద్రపరిచారు.

ఉత్తమ కవిత ను ఎంపిక చేసే బాధ్యత ..కలం స్నేహితులు బృంద సభ్యులు తీసుకొని వోటింగ్ ద్వారా ఎంపిక చేశారు.వీటిలో ఈ క్రింద తెలిపిన ఐదు కవితలకు సరిసమానంగా ఓట్లు రావడం జరిగినది. ఓటింగులో పాల్గొన్న సభ్యులకు ధన్యవాదాలు తెలియచేశారు.

1) శ్రీ గండ్రేటి తిరుపతిరావు
2) శ్రీ జేవీ చంద్రబాబు
3) శ్రీమతి శశికళ
4) శ్రీ ఏ వి యన్
5) శ్రీ రాధికారాణి

వీరికి అభినందనలు.

అలాగే ఎర్లీబర్డు బహుమతులు పొందినవారు

1) శ్రీ ఏ యస్ యన్ ఆర్
2) శ్రీ డి జి యస్ .

*- సేకరణ జె వి సి బాబు*




## త్రి శతకం పూర్తి చేసుకున్న ప్రభా కిరణాలు

శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ గారు, అధ్యక్షులు, సహృదయ సాహితీ సంస్థ అధ్యక్షుడు, భారత్ వికాస్ పరిషత్ కార్యదర్శి, అఖిల భారతీయ సాహిత్య పరిషత్ విశాఖపట్నం గత ఏడాది మే 4 నుండి ప్రతి రోజు కలం స్నేహితులు లో వెలువరిస్తున్న లఘుకవితలు 300 రోజులు 25/02/2021 న పూర్తి చేసుకున్నాయి. ఈ సందర్భముగా బీచ్ రోడ్ లో గల శ్రీశ్రీ గారి విగ్రహం పాదాల చెంత ఉంచి తన ఆరాధన,సహిత్యాభిలాశ ను చాటుకున్నారు.

అంతే కాక వీరు 3 కవితా సంపుటిలు, 1 కవితా సంకలనం ప్రచురించారు. అవి 1984లో సరిగమలు, 2008 లో కాంతి కపోతాలు, 2014లో క్రాంతి కిరణాలు, 2016లో సాయి పదపుష్పాలు పుస్తకాలు ముద్రించారు.

సహృదయ సాహితీ సంస్థ ద్వారా 1980 నుండి నాలుగు దశాబ్దాల సాహితీయానం పూర్తి చేసుకున్నారు.

సాహిత్య, సామజిక, ఆధ్యాత్మిక రంగాలలో సేవలు అందించారు శేఖరమంత్రి ప్రభాకర్

సహృదయ సాహితి ద్వారా 1993లో మహాకవి గురజాడ అవార్డు నెలకొల్పి ఆంధ్ర దేశంలో మహనీయ సాహితీ మూర్తులకు గురజాడ అవార్డు, గురజాడ జయంతి నాడు రూ.5116/- నగదు, అభినందన ఫలకము తో సన్మానిస్తున్నారు.

ఇప్పటివరకు, ఆరుద్ర, కాళోజీ, రావిశాస్త్రి, దాశరథి రంగాచార్య యుగకవి గుంటూరు శేషేంద్ర శర్మ, ఆవంత్స సోమసుందర్, మాలతి చందూర్, కాళీపట్నం రామారావు గార్లకు విశాఖ కళాభారతి లో ప్రధానం చేశారు. ఈసందర్భంగా జాతీయ స్థాయిలో కవితలు, కథానికల పోటీలు నిర్వహించారు. ప్రతి సందర్భంలోనూ ఒక సాహిత్య విలువలు గల సోవనీర్ ముద్రించారు.

ప్రస్తుతం ప్రభాకర్ గారివి 3 పుస్తకాలు. అవి 1 ఎదసవ్వడులు, 2. నాయనమ్మ పదాలు, 3. ప్రభాకిరణాలు ముద్రించే పనిలో ఉన్నారు.

సహృదయ సాహితి ద్వారా వారం వారం సాహిత్య సమావేశాలు నిర్వహిస్తూ ఇప్పటి వరకు 3 వేలు సాహిత్య సమావేశాలు నిర్వహించడం, అధ్యక్షత వహించిన అరుదైన రికార్డు.

ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల లో 80 కి పైగా సన్మానాలు, సత్కారాలు, సాహిత్య పురస్కారాలు అందుకున్నారు.

వివిధ అష్టావధాన, శతావధాన సహస్రావధానాలలో 1994 సం. నుండి నేటి వరకు పాల్గొన్న, నిర్వహించిన ఘనత వీరి స్వసంతం.. మున్ముందు ఇంకా రచనలు నిరాఘాటంగా సాగాలని ఆశిస్తూ..

సేకరణ :జె వి చంద్రబాబు



# సౌభ్రాతృత్వ పుట — బిజినెస్ మాన్



## మీరు బిజినెస్ మేనా? వ్యాపారం చేస్తుంటారా?

మీ గురించి మీ వ్యాపారంగురించి మనవారికి చాలామందికి తెలవడం మీకు ఉపయోగం..వారు మరికొందరికి చెప్పి మీ వ్యాపారం అభివృద్ధి అయ్యేలా తోడ్పడతారు..అదీకాకుండా మీ వ్యాపారానికి సంబంధించిన ప్రకటనలు రోజుకొకటి చొప్పున ఉచితంగా గ్రూపులో పెడదామను కుంటున్నారా?

అలా అయితే పూర్తిగా శిష్టకరణ వ్యాపారస్తులు మాత్రమే ఉండే వాట్సాప్ గ్రూపు BUSINESSMAN SISTAKARANAM ఉంది.. దానిలో మీరు సభ్యులుగా చేరడానికి మీ వివరాలు అడ్మిన్ నెంబరు 9247783307 / 9494745837 / 9963344957 కు పంపండి..

పంపవలసిన వివరాలు

1) పూర్తిపేరు(ఇంటిపేరు):
2) మీరు చేస్తున్న బిజినెస్ వివరాలు:
3) ఊరు:
4) మొబైల్ ఫోన్ నెంబరు:

సదాశివుని లక్ష్మణరావు
వైజాగు 19-2-2021

## ప్రధాన మంత్రి ముద్ర యోజన

mudra రుణాలు

ముద్రా అంటే మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ & రిఫైనాన్స్ ఏజెన్సీ లిమిటెడ్.

**అర్హతగల రుణగ్రహీతలు**

వ్యక్తులు, యాజమాన్య ఆందోళన, భాగస్వామ్య సంస్థ, ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, ఏదైనా చట్టపరమైన రూపాల సంస్థలు. దరఖాస్తుదారుడి కనీస వయస్సు 18 సంవత్సరాలు మరియు గరిష్ఠ వయోపరిమితిని 65 సంవత్సరాలకు నిర్ణయించాలి.

**ఉద్ఘాటన విభాగాలు**

మహిళలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, దళితులు మరియు గిరిజనులు సాధారణంగా వారి వ్యాపారాలకు ఆర్థిక సహాయం పొందటానికి తగిన అవకాశాన్ని కల్పించరు.

సహాయ నమూనాలు

మూలధన ఆస్తులను సంపాదించడానికి టర్మ్ లోన్, ఓడి పరిమితి, వర్కింగ్ క్యాపిటల్, కాంపోజిట్ లోన్.

**స్కీమ్ వర్తించే ప్రాంతాలు**

వర్తకం, తయారీ, సేవా రంగం, పిస్కల్చర్, పౌల్ట్రీ, వ్యవసాయం, తేనెటీగ పెంపకం వంటి వ్యవసాయానికి సంబంధించిన కార్యకలాపాలు. ప్లాంట్ & మెషినరీ, వ్యాపార స్థలాన్ని పునరుద్ధరించడం, వర్కింగ్ క్యాపిటల్, కార్ / 2-వీలర్ / కమర్షియల్ వెహికల్, తాత్కాలిక లేదా మరేదైనా అమ్మకాలు దుకాణాలు మరియు మొదలైనవి.

**రుణ రకాలు**

**శిశు:** రూ .50 వేల వరకు రుణాలు. వడ్డీ సంవత్సరానికి 12%. 5 సంవత్సరాల వరకు తిరిగి చెల్లించాలి.

**కిషోర్:** Rs.5,00,000 వరకు రుణాలు. వడ్డీ మరియు తిరిగి చెల్లించడం బ్యాంకుపై ఆధారపడి ఉంటుంది.

**తరుణ్:** Rs.10,00,000 వరకు లోన్. వడ్డీ మరియు తిరిగి చెల్లించడం బ్యాంకుపై ఆధారపడి ఉంటుంది.

**రుణాలు ఇచ్చే బ్యాంకులు**

27 ప్రభుత్వ రంగ బ్యాంకులు, 31 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, 17 ప్రైవేట్ రంగ బ్యాంకులు, 36 మైక్రోఫైనాన్స్ సంస్థలు, 25 నాన్-బ్యాంకింగ్ ఆర్థిక మరియు అనేక సహకార బ్యాంకులు.

**ఇతర సమాచారం**

అనుషంగిక (కొల్లేటరల్) లేదా ఇతర భద్రత అవసరం లేదు.

బ్యాంకులు సాధారణంగా ముద్రా లోన్‌ను ఖాతాదారులకు (సేవింగ్ లేదా కరెంట్ అకౌంట్) ఇస్తాయి మరియు లావాదేవీల ధృవీకరించిన విశ్వసనీయతను చూస్తాయి. CIBIL స్కోరు పరిస్థితి జతచేయబడలేదు. ముద్రా లోన్ దరఖాస్తు చేసుకున్న బ్యాంక్ లో ఖాతా తప్పనిసరి కాదు.

*వాణిజ్య ప్రకటన*




ఈ హఠ యోగ క్లాసులు కరకవలస స్మిత గారు నిర్వహిస్తున్నారు

*వాణిజ్య ప్రకటన*




కుటస్థ యోగాలయ శ్రీ శేఖరమంత్రి కోదండ స్వరూప్ గారి శ్రీమతి శశి వదన గారు నిర్వహిస్తున్నారు.

# ప్రతిభాస్థలి

## నఖ, వ్యంగ్య, వర్ణ చిత్రకారుడు పక్కి ప్రసాద్

విజయనగరానికి చెందిన పక్కి ప్రసాద్ రావు తన 'నెయిల్ ఆర్ట్'కు మంచి పేరు తెచ్చుకున్నారు. అతని చిత్రాలలో దేవుడు, దేవత, స్వాతంత్ర్య సమరయోధులు, నాయకులు, ప్రకృతి, జంతువులు మరియు మొదలైనవి ఉన్నాయి. అతను ఆయిల్ పెయింటింగ్స్, వెంట్రిలోక్విజం, మ్యాజిక్, కార్టూన్లు, గోడల లోపల చిన్న సీసాలపై పెయింటింగ్స్ లో కూడా ఉన్నారు. ఆయన రచనలకు చాలా అవార్డులు, రివార్డులు, సత్కారాలు ఉన్నాయి. అతని వయస్సు 52 సంవత్సరాలు మరియు రాష్ట్ర వ్యవసాయ అధికారిగా ఉద్యోగం, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ప్రవేశించాలనే కోరికను ఎప్పుడూ ఆపలేదు. A నుండి Z వరకు సింగిల్ రైస్ ధాన్యంపై అతని సూక్ష్మ డ్రాయింగ్, సింగిల్ పోస్ట్ కార్డుపై 30 వేల అక్షరాలు అతన్ని గిన్నిస్ రికార్డ్ స్థాయికి తీసుకువెళ్ళింది. అతను అనేక ఆర్ట్ ఎగ్జిబిషన్లు నిర్వహించి, పేదలు మరియు వరద బాధితుల కోసం డబ్బును సేకరించాడు. పిసి సర్కార్, డాక్టర్ పట్టాభి రామ్, విజయనగరం అశోక్ గజపతి రాజు, కలెక్టర్లు, కమిషనర్లు, శిష్టకరణం అసోసియేషన్స్ ఆయనను సత్కరించారు. తన ప్రయత్నాలలో మరింత ఉన్నత శిఖరాలు కి ఎదగాలని లేఖాకోరుకుంటుంది. (పక్కీ ప్రసాద్ రావు మొబైల్: 9493706936)



తన తండ్రిగారైన కృష్ణారావుగారి చిత్రంతో ప్రసాద్




















# భువన కరణం

## శిష్టకరణ కుల పటిష్ట నాయకుడు

సేవా భావం, గ్రామీణ ప్రాంతాళ్లో పేద విద్యార్ధులను ఉన్నతులుగా తీర్చిదిర్దటమే మిక్కిలి సంతృప్తినిచ్చే విషయమని అనే మన శిష్ట కరణ కుల పటిష్టనాయకులు పోలుమహంతి ఉమా మహేశ్వర రావు గారికి 'భువన కరణం' శీర్షిక అంకితం చేయడం లేఖ బృందానికి ఎంతో గర్వ కారణం.

ఉమా మహేశ్వర రావుగారు సత్యనారాయణమూర్తి వట్నాయక్, లలితాబాయి దంపతులకు 1960 డిపెంబరు 18న 6న సంతానంగా జన్మించారు.

విద్యాభ్యాసం: ప్రాథమిక, మాధ్యమిక విద్యాభ్యాసం మదనావురంలో సాగింది. టెక్కలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్, అనకాపల్లి ఎఎంఎఎల్ కళాశాలలో బి ఎస్ సి ప్రథమ శ్రేణిలో ఉతీర్ణుల్లైయారు. అ తరువాత మద్రాస్ విశ్వవిద్యాలయంలో బి ఇడి, ఎంఎస్‌సి, ఎంఇడి వూర్తి చేశారు.

ఉద్యోగ జీవితం: 1985లో ఎపి గృహ నిర్మాణ సంస్ట శ్రీకాకుళంలో. వర్కు ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. 1988 డిసెంబరులో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా ఇచ్చాపురం ప్రభుత్వ బీసీ బాలుర వసతిగ్యహంలో చేరారు. ఉమా మహేశ్వర రావుగారు ఈ మధ్యనే పైడిభీమవరం వసతిగృహ సంక్షేమ అధికారిగా పదవీ విరమణ చేసారు.

సమాజ సేవలో: 1981లో గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేశారు. అయితే తల్లి సూచన మేరకు ఆయన రాజకీయాల నుంచి తప్పుకున్నారు.. స్నేహితుడు పీ అప్పారావు ఏకగ్రీవంగా సర్పంచ్ అయ్యేందుకు కృషి చేశారు. శిష్టకరణాల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్నారు. శిష్ట కరణాల సమస్యల పరిష్కారానికి ఎంపీ రామ్మోహన్‌నాయుడు సమక్షంలో ప్రధాని మోడీని కలిశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మదనాపురంలోనే మొక్కలు నాటారు గిరిజన గ్రామాలైన జరాలి. సవరపేట, చంద్రయ్యపేటలకు రహదారి, విద్యుత్ సౌకర్యాలను కల్పించి ప్రజల మన్ననలు పొందారు. 2008లో వాకర్స్ క్లబ్ లో చేరి అనేక సేవా కార్యక్రమాలు. చేసి. ఉన్నతాధికారుల మన్ననలు పొందారు.



కుటుంబ సభ్యులతో
పోలుమహంతి ఉమా మహేశ్వర రావు

### శ్రీ పోలు మహంతి ఉమామహేశ్వర రావు గారికి అభిమాన సమర్పణలతో

అవహేళన లేని నవ్వు
ఆత్మీయ పలకరింపు
అలవి కాని ప్రేమ
అర్జునుని ఆచరణ
పితామహుని ఆలోచన
ఆటుపోట్లకు లొంగని మనస్తత్వం
కార్యదీక్షా పరత్వం
ఉద్యమ శిఖర పయనం
అందుకోవాలనే తాపత్రయం
విధులతో అలసిన శరీరం
అందుకే అందరినీ చూరగొన్న
అభిమానం
రాష్ట్ర నాయకునిగా,
శిష్ట కరణ కుల
పటిష్టనాయకునిగా,
అమర బావ అడుగుజాడలలో
ఆజ్ఞలను శిరసావహిస్తూ
ఆ దీక్ష తోనే మనందరి చిరకాల వాంఛ
అయిన బిసి సాధింపు
కులాభిమానం పై
అందరిని ఆకట్టుకునే వాడిపై
బావ ఆశయసిద్ధికై
బంధువులు ఆనందా తిశయాలకై
పెద్దల సహకారంతో
అందరి సమీకరణాలతో
ఎవరేమన్నా ఏం చేసినా
వినను, కనను
అనే ధోరణి తో
వడివడిగా అడుగులు వేస్తూ
నడుస్తూ, నడిపిస్తూ
అందరి ఆకాంక్ష అయిన
ఒ బి సి ను
సాధించగలరన్న విశ్వాసంతో

ఎల్లకాలం ఆయురారోగ్యాలతో
సుఖ సంతోషాలతో
నిండు నూరేళ్లు వర్ధిల్లాలని
ఆకాంక్షిస్తూ

*బెహరా నాగభూషణరావు,*
*గజపతినగరం.*

## సమాజ సేవ ప్రయాణంలో గొప్ప గొప్ప వారిని కలిసిన దృశ్యాలు











## ప్రముఖులతో షష్ఠి పూర్తి వేడుకలు









# వివాహ వేదిక



Vivaha Vedika
వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.



## భావి వధువులు

| | |
|---|---|
| పేరు | జి. శివ జయ లక్ష్మి |
| ఇంటిపేరు | గదయకారి |
| తండ్రి పేరు | జి.రామానందమ్ |
| గోత్రం | వెలసిల |
| పుట్టిన తేది | 22/12/1991 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5'2 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | హాజ్ పని లెక్చరర్ |
| చిరునామా | D.NO: - 36-25-14;<br>పేట; రాజమండ్రి |
| ఫోన్ నంబర్. | 9441563501;<br>7337404626 |

| | |
|---|---|
| పేరు | ఇంద్రాణి దేవి |
| ఇంటిపేరు | మణిపాత్రుని |
| తండ్రి పేరు | ఎం.మురళికృష్ణ (లేట్) |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 12/11/1988 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5'3 " |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | సాఫ్ట్వేర్ ప్రపంచ బ్యాంకు<br>సాఫ్ట్వేర్ కో |
| చిరునామా | చెన్నై |
| ఫోన్ నంబర్. | 9550425676;<br>9676092090 |

| | |
|---|---|
| పేరు | మానస |
| ఇంటిపేరు | బలరామమహంతి |
| తండ్రి పేరు | B V R మూర్తి |
| గోత్రం | కౌషిక |
| పుట్టిన తేది | 18/02/1995 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5 '1 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | డి సి సి బి |
| చిరునామా | పలాస, శ్రీకాకుళం జిల్లా. |
| ఫోన్ నంబర్. | 9491929147 |

| | |
|---|---|
| పేరు | మానస |
| ఇంటిపేరు | నరసాపురం |
| తండ్రి పేరు | ఎస్.మురళీమోహన్ |
| గోత్రం | |
| పుట్టిన తేది | 30/05/1990 |
| నక్షత్రం | ఆశ్లేష |
| ఎత్తు | 5'.6 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ప్రింట్ |
| చిరునామా | ఫ్లాట్ NO.:-<br>వినాయగర్ వర్ణనాత్మక, |
| ఫోన్ నంబర్. | 9393761291;<br>0891-2755266 |

| | |
|---|---|
| పేరు | రాధిక |
| ఇంటిపేరు | నందివాడ |
| తండ్రి పేరు | ఎస్.వెంకటరమణ |
| గోత్రం | విశ్వామిత్ర |
| పుట్టిన తేది | 24/07/1994 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | సాఫ్ వేర్ మైత్రి<br>టెక్నాలజీస్ - హైదరాబాద్ |
| చిరునామా | హైదరాబాద్ |
| ఫోన్ నంబర్. | 91333833323;<br>9985456868 |

| | |
|---|---|
| పేరు | నవ్య |
| ఇంటిపేరు | మణిపాత్రుని |
| తండ్రి పేరు | ఆనంద రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 07/01/1996 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | ఫోన్ పెన్ ఫ్రెస్ |
| చిరునామా | KOTABOMMALI<br>-DT) |
| ఫోన్ నంబర్. | 9705086994 |

| | |
|---|---|
| పేరు | అపర్ణ |
| ఇంటిపేరు | ప్రతాపరావు |
| తండ్రి పేరు | ఏ.శ్రీనివాసరావు - కాంట్రాక్ |
| గోత్రం | ఉలకేశ్వర |
| పుట్టిన తేది | 07/06/1994 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 5'.2 " |
| రంగు | చామనఛాయ |
| వృత్తి | |
| చిరునామా | H-నం.: -2-1-16;<br>VEDHI, |
| ఫోన్ నంబర్. | 9985642549;<br>7013422926 |

| | |
|---|---|
| పేరు | శ్రుతి |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | ఆర్.శ్రీనివాసరావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 22/10/1996 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5'.4 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| చిరునామా | H-నం.: -58-32-77 / 3,<br>ASHWANIPALLEM, |
| ఫోన్ నంబర్. | 9948848409;<br>9603570941 |

| | |
|---|---|
| పేరు | స్వీయ కిరణ్ పట్నాయక్ |
| ఇంటిపేరు | డప్పీరు |
| తండ్రి పేరు | డి.జగన్ మోహన్ పట్నాయక్ |
| గోత్రం | కోణ్వ |
| పుట్టిన తేది | 07/02/1994 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5'7 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఎం<br>హెచ్ ఎస్ ఇన్ఫర్మాటిక్స్ |
| చిరునామా | 16-2-738 / 2; D- బ్లాక్;<br>పొరుగుదేశాలతో భారత్ |
| ఫోన్ నంబర్. | 9985410701;<br>9491049224 |

| | |
|---|---|
| పేరు | యమిత పట్నాయక్ |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | సుధాకర్ పట్నాయక్, లేట్ |
| గోత్రం | |
| పుట్టిన తేది | 08/07/1998 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | ఉద్యోగం చేయుటలేదు |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | +917746042549 |



# వివాహ వేదిక



## భావి వరులు

| | |
|---|---|
| పేరు | ఆకాష్ ప్రేమ్ |
| ఇంటిపేరు | నందివాడ |
| తండ్రి పేరు | ఎన్.వి.వి.ఎస్.పి.సుధాకర్ |
| గోత్రం | విశ్వామిత్ర |
| పుట్టిన తేది | 20/09/1989 |
| నక్షత్రం | రోహిణి |
| ఎత్తు | 5'11 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వ సర్వీస్ కస్టమ్స్, సెంట్రల్ ఎక్సైజ్ - జీఎస్టి |
| చిరునామా | 2-62 / 110; అన్నపూర్ణ ఎన్క్లేవ్, చందానగర్, |
| ఫోన్ నంబర్. | 9866230345 |

| | |
|---|---|
| పేరు | అనిల్ కుమార్ |
| ఇంటిపేరు | వెంకమహంతి |
| తండ్రి పేరు | వి.వెంకట్రావ్ (స్టీల్ ప్లాంట్ |
| గోత్రం | నంగనరేష |
| పుట్టిన తేది | 13/05/1988 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5'.5 " |
| రంగు | చామనఛాయ |
| వృత్తి | సాఫ్ట్వేర్ వర్చ్యుసా కన్సల్టింగ్ టెక్నాలజీ |
| చిరునామా | 2/320 మాధవనగర్ ఊడేరు చోడవరం రోడ్ అనకాపల్లి, |
| ఫోన్ నంబర్. | 9849801358; 8008049163 |

| | |
|---|---|
| పేరు | అవినాష్ కుమార్ |
| ఇంటిపేరు | కంటిమహంతి |
| తండ్రి పేరు | కె.తిరుమలరావు (లేట్) |
| గోత్రం | కౌషిక |
| పుట్టిన తేది | 01/05/1992 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5'7 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | కాండుయెంట్ బిజినెస్ ప్రాసెస్ ఇండియా ఎల్ఎల్ |
| చిరునామా | విశాఖపట్నం |
| ఫోన్ నంబర్. | 9866100405 |

| | |
|---|---|
| పేరు | బి. కృష్ణ చైతన్య |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బి.వెంకట పద్మనాభరావు |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 18/09/1989 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5'.5 " |
| రంగు | మీడియం ఫెయిర్ |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి సింటెల్, ఫీనిక్స్, అరిజోనా, యూ ఎస్ |
| చిరునామా | మాధవధార, వైజాగ్ |
| ఫోన్ నంబర్. | 9885854500; 9010361842 |

| | |
|---|---|
| పేరు | బి. మల్లికార్జున్ |
| ఇంటిపేరు | పులిశెట్టేశ్వర |
| తండ్రి పేరు | బి.కామేశ్వరావో |
| గోత్రం | పులశేశ్వర |
| పుట్టిన తేది | 16/12/1990 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5'.5 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | సాఫ్ట్వేర్ ఇంజనీర్ |
| చిరునామా | హైదరాబాద్ |
| ఫోన్ నంబర్. | 9849254755; 8189934668 |

| | |
|---|---|
| పేరు | భరత్ కుమార్ |
| ఇంటిపేరు | శేఖరమంత్రి |
| తండ్రి పేరు | శంకర్ రావు |
| గోత్రం | మౌలాలి |
| పుట్టిన తేది | 10/09/1988 |
| నక్షత్రం | పూర్వ ఫల్గుణి / పుబ్బ |
| ఎత్తు | 5'6 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | పశ్చిమ బెంగాల్ సివిల్ పోలీస్ ఫోర్స్ |
| చిరునామా | ఖరగ్ పూర్ |
| ఫోన్ నంబర్. | 7501791816 |

| | |
|---|---|
| పేరు | చంద్ర మౌళి అభినాష్ |
| ఇంటిపేరు | మంత్రి |
| తండ్రి పేరు | రవి చంద్ర శేఖర్ |
| గోత్రం | కౌండిన్యస్య |
| పుట్టిన తేది | 18/07/1993 |
| నక్షత్రం | ఆరుద్ర |
| ఎత్తు | 5'10 " |
| రంగు | ఛామన ఛాయ |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి బైజూ'స్ కంపెనీ |
| చిరునామా | వైజాగ్ |
| ఫోన్ నంబర్. | 9949623233 |

| | |
|---|---|
| పేరు | చంద్రశేఖర్ |
| ఇంటిపేరు | బండలుప్పి |
| తండ్రి పేరు | బి.సుదర్శనరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 11/07/1993 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5.9 " |
| రంగు | |
| వృత్తి | ఓఎన్ జిసి ఎంఆర్ పిఎల్ (కేంద్ర ప్రభుత్వం) |
| చిరునామా | మంగళూరు కర్ణాటక |
| ఫోన్ నంబర్. | 9490817681, 9492747604 |

| | |
|---|---|
| పేరు | జగదీష్ |
| ఇంటిపేరు | అంపోలం |
| తండ్రి పేరు | రాంబాబు |
| గోత్రం | శ్రీవత్సల |
| పుట్టిన తేది | 14/11/1988 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5'9 " |
| రంగు | చామనఛాయ |
| వృత్తి | ఏ పి గ్రానైట్ (ప్రై) లిమిటెడ్ |
| చిరునామా | కోటమూరు, రాజమండ్రి |
| ఫోన్ నంబర్. | 6304589330 |

| | |
|---|---|
| పేరు | మహేష్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | నానాజీ రావు (లేట్ ) |
| గోత్రం | |
| పుట్టిన తేది | 27/01/1994 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 5'10 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | అపోలో ఫార్మసీ |
| చిరునామా | హిరమండలం |
| ఫోన్ నంబర్. | 9441853411 |

| | |
|---|---|
| పేరు | నిఖిల్ ధనుంజయ్ |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | ధనుంజయ రావు. |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 12/10/1992 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 6 ' |
| రంగు | తెలుపు |
| వృత్తి | ఐటిసి లిమిటెడ్ |
| చిరునామా | |
| ఫోన్ నంబర్. | 8500189013 |

| | |
|---|---|
| పేరు | ఆర్.ఎస్.వి.రవి తేజ |
| ఇంటిపేరు | రౌతుల |
| తండ్రి పేరు | ఆర్.నాగేశ్వరావు |
| గోత్రం | కశ్యపస |
| పుట్టిన తేది | 19/07/1991 |
| నక్షత్రం | స్వాతి |
| ఎత్తు | 5'7 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | సాఫ్ట్వేర్ ఏడీఎంట్ పూనే |
| చిరునామా | 106; తులసి విర్రంగూడ, హైదరాబాద్-32 |
| ఫోన్ నంబర్. | 9603272725; 9848272725 |

| | |
|---|---|
| పేరు | రవి కుమార్ |
| ఇంటిపేరు | కృష్ణపాత్రుని |
| తండ్రి పేరు | జగన్మోహనరావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 19/08/1986 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5'6 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి టీసీఎస్ కంపెనీ |
| చిరునామా | శ్రీకాకుళం |
| ఫోన్ నంబర్. | 9703590550 |

| | |
|---|---|
| పేరు | శ్రీనివాస్ |
| ఇంటిపేరు | కొర్లాం |
| తండ్రి పేరు | కొర్లాం గాంధీ |
| గోత్రం | కౌషిక |
| పుట్టిన తేది | 13/02/1988 |
| నక్షత్రం | జ్యేష్ఠ |
| ఎత్తు | 5'5 " |
| రంగు | తెలుపు |
| వృత్తి | ఇంటెల్ కార్పొరేషన్ |
| చిరునామా | తెట్టంగి (పాలకొండ) |
| ఫోన్ నంబర్. | 7730053539 |



# స్మృతి పథంలో

## కరణం భాష

మనలో కొంతమంది అది ఎప్పుడూ వినలేదు. కొంతమంది కి ఆ భాషలో మన పెద్దవాళ్ళు మాట్లాడే చిన్ననాటి తీపి జ్ఞాపకాలు ఉన్నాయ్. మనలో చాలా కొద్ది మంది దాన్ని నేర్చుకుని, నేటికీ ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారు.

అంతరించిపోతున్న ఒకప్పటి మన కరణాల వ్యావహారిక భాష యొక్క కొన్ని సరళమైన పదాలు, పదబంధాలను గత సంచికలో కొన్ని అందిచాము. మరి కొన్ని ఈ సారి ఆస్వాదించండి..

| తెలుగులో మాట / వ్యక్తము | కరణం భాషలో |
|---|---|
| 1. అక్క | ఒప్పు |
| 2. చెల్లి | బోని |
| 3. కూతురు | జ్యో |
| 4. కొడుకు | పో |
| 5. అల్లుడు | జోంయి |
| 6. కోడలు | బొవు |
| 7. మరదలు | సాలి |
| 8. ఆడబడుచు | నోండో |
| 9. మరిది | దెరో |
| 10. తోటి కోడలు | జా |
| 11. అడా మనిషి | మైకినా |
| 12. మొగ మనిషి | వోండరా |
| 13. మేక | చెలి |
| 14. ఆవు | గాయ్ |
| 15. కోతి | మొంకుడో |
| 16. పిల్లి | బిలాడి |
| 17. కోడి | కుక్కడా |
| 18. కుక్క | కుకురో |
| 19. పప్పు | పాయిటి |
| 20. పాచి పప్పు | జైని |
| 21. కంది పప్పు | కదుల్ జై |
| 22. మినప పప్పు | బిరి జై |
| 23. చనగ పప్పు | చనా జై |
| 24. పిండి | చిన్నా |
| 25. ఆటలు | ఖేడ్డోని |
| 26. వస్తాను | అసుంచు |
| 27. వెలతాను | జాంచు |
| 28 .ఇప్పుడు | ఎబ్బె |
| 29. అప్పుడు | సెబ్బె |
| 30. ముక్కు | నక్కో |

## కీశే శ్రీ అమర్‌నాథ్ - చలనచిత్ర రంగంలో ఒక వెలుగు వెలిగిన నటుడు

జీవిత విశేషాలు:

అమర్‌నాథ్ అసలు పేరు మానాపురం సత్యనారాయణ పట్నాయక్. ఇతడు విశాఖపట్నానికి చెందినవారు. ఇతడు 1925 లో జన్మించారు. ఇతడికి చిన్నతనం నుండే నటన, సంగీతాల పట్ల మక్కువ ఉండేది. వాటిలో విశేషమైన కృషి చేశారు. సంగీతంలో బాగా కృషి చేసి లలితసంగీత కచేరీలు ఇచ్చేవారు. మధురమైన కంఠస్వరంతో శ్రోతలను రంజింప చేసేవారు. నాటకాలలో ప్రధానపాత్రలలో నటించి పెద్దల మెప్పులను సంపాదించుకున్నారు. హాస్యరసంతో కూడిన గీతాలను రచించి స్వరపరిచి గ్రామ్‌ఫోన్ రికార్డులను ఇచ్చారు. 1950లలో ఎం.ఎస్.పట్నాయక్ పేరుతో ఇచ్చిన రికార్డులకు మంచి గిరాకీ ఉండేది. ఇతడు ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివారు. చదువు తరువాత విశాఖపట్నం లోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో గుమాస్తాగా పనిచేశారు.

సినిమా రంగం :-

భారత ఆహార సంస్థలో పనిచేస్తూ ఇతడు సినిమా అవకాశాలకోసం ప్రయత్నించారు. జి.కె.మంగరాజు, ఎం.ఎస్.నాయక్ ఇతనికి సహకరించి కొందరు నిర్మాతలకు సిఫారసు చేశారు. ఫలితంగా ఇతడికి 1953లో అమ్మలక్కలు, నా చెల్లెలు చిత్రాలలో నటించడానికి అవకాశం లభించింది. ఈ చిత్రాలు నిర్మాణదశలో ఉన్నప్పుడే ఇతడి నటనాశక్తిని గమనించి నిర్మాతలు ఇతడిని తమ చిత్రాలలో నటించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో వచ్చిన అమర సందేశం చిత్రంలో ఇతడికి నాయకపాత్ర లభించింది. ఇతడు మగవారి మాయలు అనే సినిమాను నిర్మించారు. అది ఆర్థికంగా పరాజయం పాలయింది. తరువాత ఇతనికి సినిమా అవకాశాలు సన్నగిల్లి తెరమరుగు అయ్యారు. 1973లో అమరచంద్ర మూవీస్ అనే సంస్థను స్థాపించి బాలయోగి అనే సినిమా నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సినిమాలో ఇతడు, విజయనిర్మల నాయకానాయికలు. అయితే ఆర్థిక ఇబ్బందులవల్ల ఈ సినిమా నిర్మాణం పూర్తి కాలేదు. ఇతని సంతానం రాజేష్, శ్రీలక్ష్మి చిత్రసీమలో నటీనటులుగా మంచి పేరు తెచ్చుకున్నారు.

ఇతడు 22 ఫిబ్రవరి 1980 వ తేదీన స్వర్గస్థుడయ్యారు.

*- సంకలనం: సదాశివుని లక్ష్మణరావు*




## శిష్టకరణ చరిత్రలో ఏకైక ఎమ్మెల్యే కీ. శే. ఎల్లుమహంతి భాస్కరరావు

రాజకీయాలలో పేరుగాంచిన మన శిష్టకరణ ప్రముఖ వ్యక్తి .. మన శిష్టకరణాలకే గర్వకారణం .. చరిత్ర సృష్టించిన ఏకైక రాజకీయనాయకుడు కీ. శే. ఎల్లుమహంతి భాస్కరరావు గారు.

మన శిష్టకరణాలలో మొట్టమొదటి మరియు ఇంతవరకు చిట్టచివరి యమ్ యల్ ఏ ( MLA - Member of Legislative Assembly) *కీ.శే.ఎల్లుమహంతి భాస్కరరావు పట్నాయక్* గారు. వీరు పాలకొండ (ప్రస్తుత శ్రీకాకుళం జిల్లా) నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించి 1951 వ సంవత్సరములో కాంగ్రెస్ పార్టీ MLA గా అత్యంతమెజారిటీతో గెలిచి జనరంజకంగా ప్రజాసేవచేసి తరించారు.వీరు అంతకుముందు 20 సం.లు పాలకొండ పంచాయతీ ప్రెసిడెంట్ గా ఉన్నారు.

అందుకే ఎన్నికల్లో నిలబడే మన శిష్టకరణాలు తమ నామినేషన్ లు వేసేముందు ఒకసారి ఆయన్ని తప్పక స్మరించుకోవాలి.. శిష్టకరణాల గత వైభవాన్ని తిరిగి సాధించాలి.



*- సంకలనం: సదాశివుని లక్ష్మణరావు*

# ఐక్యవేదిక విశేషాలు

## మన కార్యక్రమాల ప్రగతి

**వారపు సమావేశాలు :**

లేఖ ఫిబ్రవరి పత్రికలో ఇచ్చిన అప్ డేట్ తరువాత, చాల కార్యక్రమాలు జరిగాయి. వాటిలో మొదటిది స్కిల్ షేర్ కు సంబంధించినది.

అతిధి ఉపన్యాసకులు శ్రీ. ఎన్.అశోక్ రెడ్డి, ఆధ్య గ్రూప్ ఆఫ్ ఇన్ స్టిట్యూషన్స్, హైద్రాబాద్ యొక్క వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్. అతను వివిధ నాన్-అకడమిక్ నైపుణ్యాలు ప్రత్యేకంగా లైఫ్ స్కిల్స్ (సాఫ్ట్ స్కిల్స్) యొక్క ప్రాముఖ్యత వివరించారు, ఇవి మంచి ఉద్యోగాలు రావడంలో జ్ఞాన నైపుణ్యాలకు తోడవుతాయి. ఆయన కొన్ని ఉదాహరణలను కూడా చూపించారు, దీనిలో అతని విద్యార్థులు ఇంటర్న్ షిప్ పీరియడ్ లో వారిలి అవసరైమన పరిజ్ఞానాన్ని ఎలా పెంచోకోన్నారో వివరించారు.

తదుపరిది MSME వ్యాపారాలకు సంబంధించిన కార్యక్రమం. చర్చించిన ప్యానెల్‌లో రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ అధికారులు, రిటైర్డ్ బ్యాంకింగ్ అధికారి మరియు ప్రాక్టీస్ చేస్తున్న CA ఉన్నారు. వ్యాపార ప్రక్రియ ఎలా సెటప్ చేయబడుతుంది మరియు ప్రభుత్వ రాయతీలు పొందడానికి ఏమి చేయాలి అనే దాని గురించి వారు తమ స్వంత అనుభవాల నుండి ఉదాహరణలు తీసుకున్నారు. సాధ్యత నివేదిక నుండి చివరి ఆమోదం వరకు మొత్తం ప్రక్రియ గురుంచి చర్చించారు. సెషన్‌లో చేరిన వర్ధమాన పారిశ్రామికవేత్తలకు మరియు ఇతరులకు ఇది నిజంగా మంచి అభ్యాస సెషన్.



Ikyavedika Digital Team

మరో సమావేశంలో మన్యం బాబూరావుగారు (సదాశివుని ఇంటిపేరు) కు ముఖ్య ఆతిధ్యం ఇచ్చాము. శ్రీకాకుళం, విజినగరం, విశాఖ జిల్లాలలో గిరిజన ప్రాంతాల్లో ఆయన అద్భుతమైన సేవ చేశారు. అతను ఈ అభిరుచిని ప్రారంభించడంలో తన అనుభవాలను, మరియు ఇది సుమారు 35 సంవత్సరాలుగా ఎలా అభివృద్ధి చెందింది వివరించారు. అతని సేవలు జాతీయంగా మరియు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయి.అతను తన నిస్వార్ధ సేవతో సెషన్‌లో అందరికీ స్ఫూర్తినిచ్చాడు !!

చివరగా, ఒబిసి హోదా ఆవశ్యకత, ఒబిసి హోదా కోసం మన పోరాట చరిత్ర, రాజ్యాంగ నిబంధనలు, బిసి కమిషన్లు పనిచేసే ప్రక్రియ, రాజకీయ, కార్యనిర్వాహక లాబీయింగ్, ప్రస్తుత హోదా తదితర అంశాలపై డబ్బీరు కృష్ణారావుగారు తో మేధోమధన కార్యక్రమం జరిగింది.

**వివాహ వేదిక పురోగతి:**

లేఖ యొక్క గత సంచికలో కాబోయే వధూవరుల యొక్క ప్రస్తుత డేటాతో మేం ఒక ప్రత్యేక మైన వివాహ వేదిక పేజీని ప్రారంభించాం. సమాంతరంగా, రాబోయే మన వెబ్ సైట్ లో డేటాను పూరించడానికి కోర్ టీమ్ కూడా శిక్షణ పొందుతోంది, తద్వారా మన సమాజ సభ్యులకు వధూవర సమాచారం 24x7 లభ్యం అవుతుంది. సైట్ లో ఆసక్తికరమైన శోధన ఫిల్టర్లు ఉన్నాయి, ఇది ఆసక్తి గల పార్టీలకు గొప్పగా సహాయపడుతుంది. ఇది పూర్తిగా తయారవగానే ఆ వివరాలు మీతో పంచుకుంటాం.

## లేఖ జట్టు

**ఉప సంపాదకులు**



అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716
globalsistakaranam@rediffmail.com

**సహ సంపాదకులు**



రవి కరకవలస
96522 33372
GE.Kravi@gmail.com

**సహ సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939
jvcbabu@gmail.com

**కవర్ డిజైనర్**



రమాకాంత్ ఉరిటి
ఆంధ్ర ప్రదేశ్
70131 07433

**సంపాదకులు-ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533
naraharinath@hotmail.com

### కరస్పాండెంట్ల బృందం



సత్యనారాయణ మూర్తి పి.
తెలంగాణ
95058 13468



మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400



బాల గంగాధర్ మంత్రి
పశ్చిమ బెంగాల్
90467 86101



నరసింహారావు మంత్రి
తెలంగాణ
87127 15448



నరేష్ దశిమంత్రి
తెలంగాణ
96405 67625

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్ధన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.